
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
సోమవారం 17 నవంబరు 2025 | 5





రాజమహేంద్రవరంలో మంత్రి లోకేశ్ స్వాగత ఫ్లెక్సీలు

20న మంత్రి నారా లోకేశ్ రాక

రాజమహేంద్రవరం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఈనెల 20వ తేదీన రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారు. మొదట ఈ నెల 17, 18 తేదీల్లో పర్యటిస్తారని సమాచారం అందింది.కానీ షెడ్యూల్ మారినట్టు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆదివారం తెలిపారు.20న ఉదయం 9 గంటలకు మధురపూడి విమానాశ్రయానికి చేరుకుని నేరుగా ఆర్ట్సకాలేజికి వచ్చి నూతన భవనాలను ప్రారంభిస్తారు.అనంతరం ఆదికవి నన్నయ వర్సిటీలో నిర్మించిన భవనాలను ప్రారంభిస్తారు.ఆ రోజు సాయంత్రం చెరుకూరి కల్యాణ మండపంలో జరిగే సిటీ టీడీపీ విస్తృత సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. లోకేశ్ పర్యటన సందర్భంగా పెద్దఎత్తున ఫ్లెక్సీలు వెలిశాయి.

సందడే.. సందడి..

సందడే.. సందడి.. కార్తీకమాసం ఆదివారం వచ్చిందంటే ఆ జోష్ వేరు.. ఉత్సాహం ఉరకలేస్తోంది.. సంబరాల్లో మునిగితేలతారు.. అదీ ఆఖరి ఆదివారం అంటే ఎలా ఉంటుంది.. ఆ సందడే వేరు.. కార్తీకమాసం చివరి ఆదివారం కావడంలో జిల్లావ్యాప్తంగా వనసమారాధనలు జరిగాయి. ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. చిన్నా పెద్దా అంతా ఆడారు.. పాడారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆనందంగా గడిపారు..వాళ్ల జోష్‌కు నాయకులు తోడయ్యారు. మంత్రి కందుల దుర్గేష్ ,రాజమహేంద్రవం ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు వనసమారాధనల్లో పాల్గొని మేమున్నాం.. మీ సంక్షేమం చూస్తామంటూ భరోసా ఇచ్చారు..



ఉసిరిచెట్టుకు పూజ చేస్తున్న ఎంపీ పురందేశ్వరి

ఎమ్మెల్యేలు గోరంట్ల, ఆదిరెడ్డి వాసు

రామచంద్ర యాదవ్, బత్తుల

కార్తీక వనసమారాధనకు హాజరైన నాయకులు, జనం..చిన్నారుల ఆటాపాటా

కృష్ణుడి వేషం వేసి..నాన్న వెలుగులోకి వచ్చారు..
ఎంపీ పురందేశ్వరి

శ్రీకృష్ణుడిని మా నాన్న ఎన్‌టీఆర్ వెలుగులోకి తీసుకురాలేదు. కృష్ణుడి వేషం వేసి ఆయన వెలుగులోకి వచ్చారని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.లాలాచెరువు సమీపంలోని గోదావరి మహాపుష్కరవనంలో శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్తీక వనసమారాధనకు విచ్చేసిన ఆమె మాట్లాడారు. ఒక నాయకుడు స్టేజ్‌పై శ్రీకృష్ణుడిని ఎన్‌టీఆర్ వెలుగులోకి తెచ్చారని చెప్పడంపై ఆమె పైవిధంగా స్పందించారు. బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్రంలో బీసీవై భరోసాయాత్ర చేపడతామన్నారు. రాష్ట్రంలో 85 శాతం పైగా ఉన్న బలహీన వర్గాల అభివృద్ధి కోసం, అధికారం కోసం 40 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటానికి ఫలితం వస్తుందన్నారు. ఆ దిశగా బీసీవై పార్టీ పోరాటం చేస్తోందని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నుంచే ఈ రాజకీయ మార్పు ప్రారంభం అవుతుందన్నారు.



ఎనీవేర్.. అవినీతి!
కరప్షన్‌కింగ్‌లు..రిజిస్ట్రార్లు

కొందరు మారరంతే.. మామూళ్ల మత్తులో జోగుతారు. తప్పునూ ధైర్యంగా చేసేస్తారు. ఏదైనా సరే వీళ్ల నోటి నుంచి వచ్చే మాట.. నాకేంటి..!? ఎందుకంటే చేయి తడిపితేనే కాని పెన్ను కదలదు. చేయి తడపలేదంటే ఏదో వంక పెడతారు.. చేయాల్సిన పని ఆపేస్తారు.. నెల తరబడి తిప్పుకుంటారు.. రోజుకు తక్కువంటే రూ.50 వేలైనా వెనకేస్తారు.. ఇంతకీ మారనిది ఎవరంటారా.. సబ్‌రిజిస్ట్రార్లు.. నిత్యం మామూళ్ల మత్తులో జోగేది వీళ్లే మరి..

తూర్పుగోదావరి జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి అమ్మాయిలు మాత్రమే ఉండడంతో ఒక అబ్బాయిని దత్తత తీసుకున్నాడు. కుమార్తెలకు పెళ్లిళ్లు చేసి.. ఆస్తి మొత్తం దత్తపుత్రుకికి రాసిచ్చేశారు. ఆ తర్వాత అతను చనిపోయాడు. తండ్రి గిఫ్ట్‌గా ఏదైనా ఆస్తి రిజిస్ట్రేషన్ చేసి చనిపోతే అది రద్దు చేసే అధికారం ఉండదు. కాని ఆ రిజిస్ట్రేషన్ రద్దు చేసేశారు. ఇది ఎలా జరిగిందనేది అందరికీ ఆశ్చర్యం. ఎనీవేర్ రిజిస్ట్రేషన్‌లో లొసుగుల వల్ల ఇటువంటి తప్పులు జరుగుతున్నాయి.

గత వైసీపీ హయాంలో గోపాలపురంలో ప్రభుత్వానికి, ప్రైవేట్ వ్యక్తుల మధ్య వివాదాస్పదంగా ఉన్న భూమిని వైసీపీ నేతలు తక్కువ ధరకు కొనుగోలు చేసి కొవ్వూరు, కోరుకొండ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకోవడమేకాకుండా డబుల్ రిజిస్ట్రేషన్లు చేసేశారు. సర్వే నెంబర్ ముందు ఏదో ఒక అక్షరం పెట్టి కానిచ్చేశారు. ఉదాహరణకు సర్వే నెంబర్ 11/1 ఉంటే ఆ పేరుతో అప్పటికే రిజిస్ట్రేషన్ అయితే సర్వే నెంబర్ 11/1ఎ అని మార్చి డబుల్ రిజిస్ట్రేషన్లు చేసేశారు. డాక్యుమెంట్ రైటర్ నుంచి మొదలుపెట్టి సబ్‌రిజిస్ట్రార్ వరకూ మామూళ్లు ఇచ్చుకుంటూ మనది కాని ఆస్తి కూడా ఇలాగ మనదైపోతోంది. రాజమహేంద్రవరం భాస్కర్‌నగర్‌లో ఇటువంటి రిజిస్ట్రేషన్లు కోకొల్లలు.

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌లుగా మారిపోయాయి. మామూళ్లు లేనిదే పనిజరగని ప్రభుత్వ కార్యాలయం ఏదైనా ఉందంటే అది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమే. అయినా మన ఏసీబీ అధికారులు ఎందుకో కనపడదు. ఎందుకంటే అక్కడ అవినీతి ఉండడం తో క్షేత్రంలో అవినీతి జరుగుతున్నా పట్టించుకోరు. కనీసం కన్నెత్తి చూసే ధైర్యమూ చేయరు. జిల్లా కేంద్రాల్లో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ప్రతిరోజూ సబ్ రిజిస్ట్రార్ రూ.లక్షపైనే అది నంగా ఇంటికి తీసుకెళతారని ఒక ఉద్యోగి చెప్పిన మాట. అయినా ఏసీబీ అధికారులు పట్టరు. జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ చాలా తెలివిగా ఉంటారు. ఏ రూపాయి వారి వద్ద పెట్టుకోరు. వారికి బ్రోకర్లు ఉంటారు. ఎక్కువ రిజిస్ట్రేషన్లు తెచ్చే లేఖరికి ఎక్కువ మంతనాలు సాగిస్తారు. వారు ఏం చెబితే అది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరిగి తీరుతుంది.

మామూళ్లు.. మామూలే..

రిజిస్ట్రేషన్ ఏదైనా సరే మామూళ్లు ఇవ్వాల్సిందే. కేవలం భూములు కొనుగోలు, అమ్మకాల రిజిస్ట్రేషన్లే కాదు. గిఫ్ట్, తనఖా, పూర్వపు ఆస్తి పంపకాలు, మ్యారేజ్ రిజిస్ట్రేషను, జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ, సేల్ అగ్రిమెంట్ కమ్ జీపీ, లీజ్ డీడ్, విలునామా, చెల్లు రశీదులు ఇలా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అనేక లావాదేవీలు జరుగుతుంటాయి. ఏ రిజిస్ట్రేషన్ అయినా డబ్బు సమర్పించాల్సిందే. రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్ అయిన తర్వాత అవినీతి తగ్గిపోతుందని అందరూ అనుకున్నారు. ప్రభుత్వాలు విస్తృత ప్రచారం చేశాయి. కానీ ఎక్కడా తగ్గలేదు. సబ్‌రిజిస్ట్రార్లతోపాటు, ఆఫీసుల్లో పని చేసేవారందరికీ మామూళ్లు ఇవ్వవలసిందే. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు అవినీతిలో మునిగితేలుతున్నాయి.

- సబ్ రిజిస్ట్రార్‌కు మామూళ్లు చెల్లించాల్సిందే
- ఒక్కో రిజిస్ట్రేషన్‌కు 2 శాతం లేదా 3 శాతం
- ఏదైనా తప్పు దొర్లితే మామూళ్లు అధనమే
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పెరిగిన దోపిడీ
- రోజు అధనంగా లక్షలు.. వేలు
- అయినా కన్నెత్తి చూడని ఏసీబీ

36 ఆఫీస్‌లు..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 36 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో 12, కోనసీమ జిల్లాలో 15, కాకినాడ జిల్లాలో 9 ఉన్నాయి. ప్రతి జిల్లాకు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం (డీఆర్) ఉంది. ఒక్కో జిల్లాలో నెలకు 6 వేల నుంచి 7వేల వరకూ రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. మొత్తం ఉమ్మడి జిల్లాలో నెలకు సుమారు 20వేల వరకూ రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ప్రతీ దానికీ మామూళ్లే. కాకినాడలో ఈ ఏడాది మార్చిలో జిల్లా రిజిస్ట్రార్ తన అసిస్టెంట్ సహా లంచం తీసుకుంటూ పట్టుబడ్డారంటే అంటాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుంది.


సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అమ్మామ్మా ఎంతో తెలుసా రూ.12,500. ఈ రేటు ఎం తేడాలేపోతేనే.. రాగితాల్లో ఏదైనా తేడా ఉంటే.. తేడాను బట్టి రేటు ఉంటుంది. అది ఎంతేనేది చెప్పడం కష్టమే. అది సబ్ రిజిస్ట్రార్ దయపై ఆధారపడి ఉంటుంది మరి.. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ సబ్ రిజిస్ట్రార్ ఒక రేటు ఉంటుంది. అదే 2 శాతం లేదంటే 3 శాతం. ఏం తేడా లేదోతే ప్రతి రిజిస్ట్రేషన్‌కి ఈ మొత్తం చెల్లించాల్సిందే. ఇది లేఖరి దగ్గర మొదలైపోతోంది. మన తీసుకెళ్లిన ఆస్తిని బట్టి ఎంత ఖర్చవుతుందనేది లేఖరు చెప్పేస్తారు. రూ.10 లక్షల విలువ కలిగిన ఆస్తి అంటే అన్ని ఖర్చులు కలుపుకుని రూ.లక్ష వరకూ ఖర్చవుతుందని చెబుతాడు. దీనిలో సబ్‌రిజిస్ట్రార్ 2 శాతం అంటే రూ.2 వేలు. లేదంటే 3 శాతం రూ.3 వేలు ఉంటుందన్నమాట. ఇదికాక ఆ ఆఫీస్‌లో పనిచేస్తున్న వారికి రూ.2 వేల వరకూ ఉంటుంది. ఇందులోనూ సబ్‌రిజిస్ట్రార్‌కు వాటా మామూలే. అధికారిక లేఖరి ఖర్చులు.. ఇలా అన్నీ కలుపుకుంటే రూ.77,500 అయ్యే ఖర్చును మామూళ్లతో కలిపి రూ.లక్ష చేస్తారు.

అవినీతి జరిగేదిలా..

సాధారణంగా రూ.10 లక్షల విలువ ఉన్న ఆస్తికి రిజిస్ట్రేషన్ చేయించు కోవాలంటే ప్రస్తుత విలువ ప్రకారం రూ.75,500 చలానా కట్టాలి. డాక్యుమెంట్ రైటర్‌కి రూ.2 వేలు ఇవ్వాలి.. ఇదీ రివాజు. అంటే మొత్తం అంతా కలిపి రూ.77,500 అవుతుంది.. అయితే రూ.10 లక్షల ఆస్తి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే అన్ని ఖర్చులు కలిపి సుమారు రూ.90 వేలు పైనే అవుతుంది. ఎందుకంటే

నిద్దరోతున్న ఏసీబీ..

ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఉన్న తాఖీదులకు కొంత వాటా ఇవ్వాలనే వాదన ఉంది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో ఏసీబీ ఆకస్మిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. చాలాచోట్ల భారీగా అవినీతి సొమ్ము లభ్యమైంది.కానీ ఉమ్మడి గోదావరి జిల్లాలో భయం లేకుండా పోయింది. పలు జిల్లాల్లో దాడులు జరిగిన మర్నాడు ఓ సబ్‌రిజిస్ట్రార్ ఒక రిజిస్ట్రేషన్‌లో తనకు ఎంతిస్తారని నేరుగా అడిగాడంటే అక్కడున్న వారంతా అవాక్కవడం గమనార్హం. మొత్తం మూడు జిల్లాల్లో రోజూ రూ.లక్షల్లోనే అవినీతి జరుగుతోంది.ఇకనైనా ఏసీబీ అధికారులు ఫోకస్ చేయండి పట్టుబడుతాం అన్నట్టు కాకుండా ఆకస్మిక తనిఖీలు చేసినా చేసేనా పట్టుబడుతారు.



ఆ పంచాయితీ.. తేలరా!
నోటీసులే చ రికవరీల్లేవ్

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఎందెందు వెతికినా నేటికీ అవినీతి చాయలు కనిపిస్తునే ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా.. అధికారులు మారినా ఆ అవినీతి చిట్టాలు మాత్రం బయటకు రావడం లేదు. దానికి బాధ్యులైన వారిపై చర్యలు కానరావడంలేదు. జిల్లావ్యాప్తంగా పంచాయతీల్లో పెద్ద ఎత్తున అవినీతి కంపు పేరుకుపోయింది.పంచాయతీల్లో లక్షలు నొక్కేసిన వారికి తూతూ మంత్రాన షోకాజ్ నోటీసులు, కొంత మంది అధికారులపై సస్పెన్షన్ వేటు వేస్తున్నారే కాని అవినీతికి సొమ్ము రికవరీ విషయంలో చర్యలు కానరావడం లేదు. ఉన్నతాధికారుల హస్తం ఉందో ఏమో కానీ కొసరు చర్యలతో సరిపెడుతున్నారు.

- పంచాయతీల్లో అవినీతి ఊడలు
- రుజువైనా సస్పెన్షన్లతో సరి
- రికవరీలో వెనుకంజ
- నేటికీ చర్యలు శూన్యం
- తూతూమంత్రంగా తనిఖీలు
- అధికారులపైనా అనుమానాలు

తనిఖీలు చేస్తారా?

గ్రామ పంచాయతీల్లో ప్రతి మూడు నెలలకోసారి ఈవోపీఆర్డీ(ప్రస్తుత కేడర్ డిప్యూటీ ఎంపీడీవో), ప్రతి ఆరు నెలలకోసారి డివిజనల్ పంచాయతీ అధికారి, ఏడాదికోసారి జిల్లా పంచాయతీ అధికారి పంచాయతీలకు సంబంధించిన నగదు పుస్తకం, గ్రామంలో అభివృద్ధి, పన్నుల వసూళ్ల తదితర అంశాలపై తనిఖీలు నిర్వహించాలి. అయితే తూర్పుగోదావరి జిల్లాలో ఏం జరిగిందో తెలియదు కానీ, కొన్నిచోట్ల రూపాయలు అవకతవకలకు పాల్పడ్డారు. చాలా వరకూ అవినీతి బాగోతాలు బయటపడ్డాయి కూడా. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవినీతిపై విచారణ చేపట్టి నివేదికలు సమర్పించారు. అయినా నేటికీ చర్యల్లేవ్. ప్రత్యేకాధికారులుగా ఉన్నతాధికారులు పంచాయతీల్లోనూ అవకతవకలు వెలుగు చూశాయి. ముఖ్యంగా రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలం పరిధిలోని వెంకటనగరం, దవళేశ్వరం, వేమగిరి గ్రామాలకు ఎంపీడీవోలు, డీపీవో, ఆర్‌డీవో, డీఎల్‌పీవో, ఈఓపీఆర్డీ, కమిషనర్లు ప్రత్యేకాధికారులుగా పనిచేశారు. వీరిపై ఎలాంటి చర్యలు లేకుండా ఒక్క గ్రామ కార్యదర్శుల పైనే వేటు వేశారు.

ఇదీ అవినీతి చిట్టా..

సీతానగరం మండలం రఘుదేవపురం పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన రాజశేఖర్‌తో పాటు మరో ముగ్గురు సుమారు కోటి 8 లక్షలు దుర్వినియోగం చేశారు. ఈ విషయం బయటపడడంతో రాజశేఖర్‌ను సస్పెండ్ చేశారు.రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలోని చిన్న పంచాయతీలో సుమారు రూ.35 లక్షల వ్యక్తిగత పద్ధతులతో కార్యదర్శి సిహెచ్ రాణిని సస్పెండ్ చేశారు. ధవళేశ్వరం పంచాయతీలో గత ప్రభుత్వంలో సుమారు రూ.48 లక్షల అవినీతి జరిగినట్టు నివేదికలు చెబుతున్నాయి.ఆ సమయంలో ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శిగా ఉన్న రెడ్డి మణికంఠరావు. నిబంధనలకు విరుద్ధంగా ఆయన కుమార్తెకు పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగం ఇప్పించారని ఆ శాఖ మంది పంచాయితీరాజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో గత కలెక్టర్ ప్రశాంతి జిల్లా రిజిస్ట్రార్‌ను విచారణకు ఆదేశించగా నియమించిన నివేదిక ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేసినా చర్యలు లేవు. మరో కార్యదర్శి చంద్రశేఖర్ కోనసీమ జిల్లాలో పంచాయతీ కార్యదర్శిగా ఉన్నారు.కడియపులంక పంచాయతీ పరిధిలో 2021-23 కాలంలో రూ.65.60 లక్షల ప్రజాధనం దుర్వినియోగమైంది.అప్పటి పంచాయతీ కార్యదర్శి డి.విజయరాజు రూ.55,84,960, మరో పంచాయతీ కార్యదర్శి కేవీఎస్ఎన్. రాజశేఖర్ రూ.4,87,897,మాజీ సర్పంచ్ (లేటు) రూ.4,87, 897 అవకతవకలు చేసినట్టు తేల్చారు.ఈ విషయమై విజయరాజుకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. రాజశేఖర్ సస్పెన్షన్‌లో ఉన్నారు.జిల్లాలో ఓ పంచాయతీ పరిధిలో 2013-18లో సర్పంచ్‌గా సేవలందించిన వ్యక్తి పేరునే పీడీ అకౌంట్ ద్వారా నిధులు సొమ్ములు డ్రా చేస్తున్నారు. ఇదే విషయమై గత సోమవారం కలెక్టరేట్‌లో నిధుల దుర్వినియోగంపై కొందరు ఫిర్యాదు చేశారు. ఇలా చెప్పుకుంటూపోతే అనపర్తి, రాజానగరం, గోకవరం, గోపాలపురం, దేవరపల్లి, కొవ్వూరు, పెరవలి, కోరుకొండ మండలాల పరిధిలో చాలానే ఉన్నాయి.



5కె రన్‌లో పరుగు పెడుతున్న మంత్రి దుర్గేష్ తదితరులు

వజ్రోత్సవ వేదికపై సిబ్బందులు వేస్తున్న మంత్రి

స్వర్ణ నిడదవోలు సాధిద్దాం!
5కె రన్‌లో మంత్రి దుర్గేష్

నిడదవోలు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్రప్రదేశ్-2047లో భాగంగా స్వర్ణ నిడదవోలు సాధించే దిశగా పనిచేద్దామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు పురపాలక సంఘంగా ఏర్పడి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం వజ్రోత్సవ వేడుకలు ప్రారంభించారు. దీనిలో భాగంగా తెలిరోజు ఆదివారం 5కే రన్ నిర్వహించారు. 5కె రన్‌లో మంత్రి ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరిగే వజ్రోత్సవ వేడుకలను మంత్ర కలిసికట్టుగా విజయవంతం చేయాలన్నారు. 5కె రన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పాపురాలు ఎగురవేసి జెండా ఊపి వజ్రోత్సవ వేడుకలు 5కె రన్ నిర్వహించారు.వజ్రోత్సవ వేడుక వేదికపై యువతను ఉత్సాహ పరిచేందుకు మంత్రి దుర్గేష్ స్టెప్పులు వేసి అలరించారు.కార్యక్రమంలో చైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ తోట కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వేసినారు!
ముమ్మరంగా నారుమళ్లు



- వర్జీనియా సాగుపై దృష్టి
- ఆలస్యమైన పొగాకు సాగు
- దిగుబడిపై రైతుల ఆందోళన

గోపాలపురం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మెట్ట ప్రాంతంలో వర్జీనియా పొగాకు నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో పసుపు బంగారంగా పిలుచుకుంటున్న వర్జీనియా పొగాకు అంతర్జాతీయ వంటగా పేరుగాంచింది. ప్రభుత్వానికి, రైతాంగానికి అధిక ఆదాయాన్నిచ్చే ప్రధాన వాణిజ్య పంట వర్జీనియా పొగాకు. మెట్ట ప్రాంతంలో గోపాలపురం, దేవరపల్లి, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెం తదితర మండలాల్లో వేలాది ఎకరాల్లో ఈ పంటను విస్తారంగా సాగుచేసుకుంటున్నారు. వాస్తవానికి అక్టోబర్ మొదటి వారం నుంచి పొగాకు నాట్లు ప్రారంభిస్తారు. ఈ ఏడాది తుపాన్‌ల ప్రభావంతో పొగాకు నాట్లు వేసేందుకు భూమి అనుకూలించకపోవడంతో రైతులు వెనుకడుగువేశారు. నవంబరు రెండో వారం నుంచి వాతావరణం పొడిగా ఉండడంతో ఒక్కసారిగా రైతులు నాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. రేయింబవళ్లు తేడా లేకుండా దుక్కులు దున్ని నాట్లు సిద్ధం చేశారు.ప్రతీ ఊరులోనూ దాదాపు అందరూ పొగాకునాట్లు వేసే పనిలో తలమునకలై వున్నారు. ఈ ప్రాంతంలో పొగాకు సాగు కాలం ఆరు నెలలు ఉంటున్నప్పటికి అమ్మకాలు పూర్తయ్యేసరికి గతేడాది పండించిన పంటను నవంబర్ 10వ తేదీ వరకు రైతులు విక్రయం సాగుతునే ఉండటం గమనార్హం.ఈ ఏడాది నాట్లు ఆలస్యంగా ప్రారంభం కావడంతో దిగుబడి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.






చూడయ్యా..సుందరేశ్వరా..!

కార్తీకమాసం సందర్భంగా శివాలయాలు కిటకిటలాడుతున్నాయి. ఎక్కడికక్కడ భక్తులు స్వామిని ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో శ్రీబాలాత్రిపుర సుందరీ సమేత సుందరేశ్వరస్వామికి కార్తీకమాసం ఆదివారం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేక మలుపుల విశ్వరూప చేశారు. స్వామి ఇలా దర్శనమిచ్చారు. - కొవ్వూరు





సూర్యాస్తమయం..

అది సూర్యాస్తమయం.. మెల్లగా సూరీడు కిందకు దిగుతున్నాడు.. గోదావరిపై కిరణాలు ప్రసరిస్తూ కనువిందు చేశాడు. యానాం రాజీవ్‌గాంధీ బీచ్‌లో గౌతమీ గోదావరి వద్ద ఆదివారం కనిపించిన అందమైన దృశ్యాలను 'ఆంధ్రజ్యోతి' కెమెరా క్లిక్ మనిపించిందిలా...
- యానాం (ఆంధ్రజ్యోతి)

కార్తీకం.. రూ.కోటి ఆదాయం!

- సత్యదేవుడి సన్నిధికి ఆదివారం లక్షమంది భక్తుల రాక
- 10,523 వ్రతాలు
- వివిధ విభాగాల ఆలయానికి సమకూరిన రూ.కోటి ఆదాయం



సత్యదేవుడి ఆలయంలో వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

అన్నవరం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం చివరిదశకు చేరుతుండడంతో అన్నవరం సత్యదేవుడి సన్నిధి ఆదివారం అశేష భక్తజనంతో పోటెత్తింది. సత్యదేవుడి వ్రతాల సంఖ్య 10వేలుదాటింది.10,523 వ్రతాలు జరగగా సుమారు లక్షమంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. వివిధ విభాగాల ద్వారా రూ.కోటి ఆదాయం లభించింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని 2గంటల నుంచి వ్రతాలు, సర్వదర్శనాలు ప్రారంభించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చైర్మన్ రోహిత్ లిఫ్ట్ ప్రాంగణం, ఈవో సుబ్బారావు వ్రత మండపాలు, క్యూలైన్‌లను పర్యవేక్షించారు. రద్దీ అధికంగా ఉండడంతో ఆలయం లోపల ఖాళీ ఆధారంగా హోల్డింగ్ పాయింట్ల నుంచి రథపాత్‌కు వదిలారు. తూర్పురాజగోపురం ఎదురుగా రావిచెట్టు దిగువున ఉన్న గేట్ల ను మూసివేశారు. స్వామివారి ప్రత్యేక దర్శనానికి 3గంటలు, వ్రతంకోసం వచ్చిన భక్తులు వ్రతం, దర్శనం పూర్తవడానికి సుమారు 5గంటలు వేచిఉన్నారు. నిత్యాన్నదాన ట్రస్ట్ ద్వారా 40వేల మందికి ఉచిత పులిహోర ప్రసాదం వితరణ గావించారు.



స్వామివారి దర్శనానికి క్యూలో వేచిఉన్న భక్తులు

ఘనంగా రథోత్సవం



రథంపై విహరిస్తున్న స్వామి,అమ్మవార్లు

సత్యదేవుడికి వారాంతపు ఆర్జితసేవయిన రథోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. భక్తుల రద్దీ నేపథ్యంలో ఉదయం జరగాల్సిన రథోత్సవం సాయంత్రం నిర్వహించారు. ప్రధానాలయం నుంచి స్వామి,అమ్మవార్లను తూర్పురాజగోపురం వద్దకు తోడ్కొనివచ్చి ప్రత్యేక పూజలు చేసి అనంతరం పండితుల మంత్రోచ్చరణల నడుమ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.

రూ.లక్ష విరాళం

అన్నవరం దేవస్థానంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి చింతలపూడికి చెందిన చిట్టూరి జయబాబు రూ.1,01,116 విరాళం ఆలయ ఈవో సుబ్బారావుకు అందజేశారు. దాతను ఆయన అభినందించి వారికి స్వామివారి ప్రసాదం, ప్రత్యేకదర్శన సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో పీఆర్వో అనకాపల్లి ప్రసాద్ తదితరులున్నారు.



ఈవోకు విరాళం అందజేస్తున్న దాత

ఆరోగ్య ప్రదాత ధన్వంతరి

- చింతలూరులో కొలువైన స్వామివారు
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏకైక ఆలయం
- నేడు జయంతి సందర్భంగా వ్రతం, పూజలు



చింతలూరులో కొలువైన ధన్వంతరిస్వామి



చింతలూరులోని ధన్వంతరి ఆలయం

ఆలమూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య ప్రదాతగా, దర్శనభాగ్యంతో సర్వరోగ నివారణ కలిగించే శక్తి గల స్వామిగా శ్రీధన్వంతరి స్వామిని కొలుస్తారు. శ్రీమన్నారాయణుని యేకవింశతి అవతారాల్లో పన్నెండవది ధన్వంతరి అవతారం. ఇంతటి శక్తిగల ధన్వంతరి స్వామివారికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏకైక ఆలయం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరులో ఉంది. దేవదానవులు అమృత సంపాదనకై క్షీర సాగరాన్ని మథించే తరుణంలో శంఖు, చక్ర, ఔషధ, సుధా కలశాలు నాలుగు హస్తముల ధరించి పాలకడలి నుంచి బయల్పడిన విష్ణంశసంభూతుడు ధన్వంతరి. దుర్వాసుని శాపంతో రోగభూయిష్టమైన స్వర్గలోకంలో ఆయుర్వేద ప్రచారకుడై, ఆరోగ్య ప్రదాతయై ఆరాధ్యదైవమైనాడు ఈ స్వామి. ధన్వంతరిని ఆయుర్వేద రంగానికి ఆరాధ్య దైవంగా కొలుస్తారు. ఆయన కరుణాకటాక్షాలతోనే ఆయుర్వేద రంగం కొనసాగుతోందని పలువురు ఆయుర్వేద పండితుల విశ్వాసం. ధన్వంతరి స్వామి కటాక్షంతో ఆయుర్వేద పండితుడు, వేంకటేశ్వర ఆయుర్వేద నిలయం వ్యవస్థాపకులైన వైద్యరాజ ద్విభాష్యం వేంకటేశ్వర్లు భక్తి ప్రపత్తులతో ధన్వంతరిస్వామి ఆలయాన్ని ఆలమూరు మండలం చింతలూరులో 1942లో ప్రతిష్ఠించి నిత్య ధూప, దీప, నైవేద్యాదులకు శ్వాశత భూ వసతి కల్పించారు. వేంకటేశ్వర ఆయుర్వేద నిలయం ప్రస్తుతం మేనేజింగ్ డైరెక్టర్ ద్విభాష్యం వెంకటశ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ధన్వంతరి ఆలయాన్ని పునరుద్ధరణ చేసి అభివృద్ధి చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఏకైక ఆలయంగా ఉండడంతో ధన్వంతరీ స్వామిని దర్శించుకోవడానికి అనేక ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. శ్రీధన్వంతరి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి చింతలూరు రానున్నారు. ధన్వంతరి వ్రతం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరగనున్నాయి.

'లోవ'లో భక్తుల కోలాహలం

రూ.2.46 లక్షల ఆదాయం





దర్శనమిస్తున్న తలుపులమ్మ, క్యూలో బారులుతీరిన భక్తులు

తుని రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని మండలంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం లోవ దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం భక్తుల కోలాహలంగా మారింది. ప్రత్యేక క్యూలలో బారులుతీరిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానం ఏర్పాటు వసతి గదుల్లో వంటావార్పు చేసుకుని కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. వివిధ విభాగాల ద్వారా ఆలయానికి రూ.2.46 లక్షల ఆదాయం సమకూరినట్టు ఆలయ ఈవో విశ్వనాథరాజు తెలిపారు.

లారీ ఢీకొని వృద్ధుడి మృతి



మరణించిన ఏసురత్నం

అమలాపురం రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నుంచి అంబాజీపేట వైపు వెళ్తున్న మోటారు సైకిలిస్టు పరమట ఏసురత్నం (65) కంటైనర్ లారీ వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందినట్టు తాలూకా ఎస్‌ఐ వై.శేఖర్‌బాబు తెలిపారు. అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన ఏసురత్నం ఆదివారం సాయంత్రం పని కోసం మోటారుసైకిల్‌పై అమలాపురం వచ్చాడు. పని ముగించుకుని తిరిగి ఇంటికి బయలుదేరాడు. ప్రధాన ఏజీ రోడ్డుపై బండారులంక అంబేడ్కర్‌నగర్‌కు వచ్చేసరికి కాకినాడ నుంచి భీమవరం వెళ్తున్న అశోక్ లేలాండ్ కంటైనర్ లారీ మోటారుసైకిల్‌ను వెనుక నుంచి ఢీకొంది. ఏసురత్నం తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని అమలాపురం ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ శేఖర్‌బాబు పేర్కొన్నారు..

మల్లేపల్లిలో తాచుపాము హతం

గండేపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామం అనపరాజుపేటలో ఆదివారం రాత్రి గోధుమ తాచుపాము హల్‌చల్ చేసింది. కాలనీకి చెందిన ఆలేటి అప్పారావు ఇంటి లోపలకి పాము ప్రవేశించి చీకట్లో పడగ విప్పి ఉండడంతో స్థానికులు ఒక్కసారిగా చూసి భయాందోళనకు గురయ్యారు. తర్వాత పాము పెంకులోకి దూరడంతో గ్రామస్తులు అక్కడికి చేరుకుని పెంకులు తీసి పామును హతమార్చారు.



గ్రామస్తులు హతమార్చిన తాచుపాము

అక్రిడిటేషన్ కేవలం సర్టిఫికేషన్ కాదు

ఎన్ఈటీఎఫ్, న్యాక్, ఎన్‌బీఏ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ డి.సహస్రబుద్దే



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

జేఎన్టీయూకే, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్‌ను అమలుచేయడం విద్యానాణ్యతను ప్రపంచస్థాయికి తీసుకువెళ్లే మొదటి అడుగని, అక్రిడిటేషన్ అనేది కేవలం సర్టిఫికేషన్ ప్రక్రియ కాదని ఎన్ఈటీఎఫ్, న్యాక్, ఎన్‌బీఏ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ డి.సహస్రబుద్దే అన్నారు. జేఎన్టీయూకే అలూమ్నీ ఆడిటోరియంలో న్యూఢిల్లీలోని ఎన్‌బీఏ, జేఎన్టీయూకే, ఏపీఎస్సీహెచ్‌ఈ సంయుక్తంగా అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్, అక్రిడిటేషన్‌పై అవగాహన కల్పించేందుకు ఆదివారం వర్క్‌షాప్ నిర్వహించినట్టు పీఆర్వో, రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. గౌరవ అతిథులుగా సహస్రబుద్దే, ఉపకులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్, ఎన్‌బీఏ కార్యదర్శి డాక్టర్ అనిల్‌కుమార్ నస్సా.. అతిథులుగా ఒరిస్సా రాష్ట్ర ఓపెన్ యూనివర్శిటీ వీసీ పట్నాయక్, ఎంఎస్ రామయ్య యూనివర్శిటీ డీన్ రంగనాథ్, డైరెక్టర్ రవీంద్ర పాల్గొన్నారు. సహస్రబుద్దే మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులకు శిక్షణనివ్వడం, నేర్చుకున్న దాని ప్రాముఖ్యతను చూపించడం భవిష్యత్‌లో భారత విద్యా వ్యవస్థ లక్ష్యం కావాలన్నారు. ఆర్.మధు, కె.కృష్ణభాస్కర్, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, డైరెక్టర్లు ఉన్నారు.

కాకినాడలో టైక్వాండో చాంపియన్‌షిప్



క్రీడాకారులతో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ సిటీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి 39వ సబ్ జూనియర్, 8వ కాండేట్, 41వ సీనియర్ చాంపియన్‌షిప్ పోటీలు కాకినాడ సూర్యకళామందిరంలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 250మంది క్రీడాకారులు హాజరయ్యారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించి రాష్ట్ర కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని ఆకాంక్షించారు. విద్య, ఉద్యోగాల్లో క్రీడా రిజర్వేషన్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎస్‌కే అబ్దుల్‌సలామ్, డీఎస్‌డీవో సతీష్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలతో రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు రాయుడు శ్రీను, రాష్ట్ర కోశాధికారి ఎం.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భార్య మరణించిన నాలుగు రోజులకే...

విద్యుత్‌షాక్‌తో భర్త మృతి

అల్లూరి జిల్లా గుండాల గ్రామంలో ఘటన



మృతిచెందిన వెంకటేశ్వర్లు

ఎటపాక, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో మహిళ చనిపోయిన బాధ నుంచి కుటుంబం తెరుకోకముందే ఆ ఇంట్లో మరో విషాదం జరిగింది. కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే అనుకోని ప్రమాదంతో ఇంటి పెద్ద దిక్కును కోల్పోవల్సి వచ్చింది. ఈ ఘటన అల్లూరి జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బాసిబోయిన సుబ్బలక్ష్మి నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె పెద్దకర్మ (కార్యం) ఈనెల 24న కుటుంబసభ్యులు చేయనున్నారు. కార్యక్రమం కోసం ఆదివారం మృతురాలి భర్త బాసిబోయిన వెంకటేశ్వర్లు (56), అతడి కొడుకు ఇంటి ఆవరణలో ఉన్న స్థలాన్ని శుభ్రం చేస్తున్నారు. ఇంటి ఆవరణలో 33 కేవీ విద్యుత్ లైన్ ఉండగా దాని కింద భా గాన ఫైబర్‌నెట్ (కేబుల్స్) ఉన్నాయి. ఇంటికి చెందిన విద్యుత్ సర్వీసు వైరు కింద కు వేలాడుతూ ఉండగా దానిని ఫైబర్‌వైరుతో కలిపి కట్టేందుకు ఇం ట్లో ఉన్న పాత విద్యుత్ వైర్లు తెచ్చి పైకి లాగి కట్టే క్రమంలో వెంకటే శ్వర్లుకు ఫైబర్ వైర్ల పైన ఉన్న 33కేవీ విద్యుత్ వైర్లకు విసిరిన పాత సర్వీస్ వైరుకు ప్రమాదవశాత్తు తగిలి షాక్ కొట్టిం ది. కాలిన గాయాలైన వెంకటేశ్వర్లును కుటుంబసభ్యులు వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతడు మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. 4రోజుల వ్యవధిలో దంపతులు మృతిచెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ ప్రిలిమనరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హత కల్గిన తూర్పుగోదావరి జిల్లా వాసులకు విజయవాడలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు రాజమహేంద్రవరంలోని బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు బి.శశాంక తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ ఉచిత శిక్షణకు బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులని... దరఖాస్తులను నవంబరు 25వ తేదీలోగా రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పక్కన ఉన్న బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డిసెంబరు 5న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారని, అందులో ఉత్తీర్ణులైనవారికి మెరిట్ ఆధారంగా, రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక చేసి విజయవాడ గొల్లపూడిలోని బీసీ భవన్‌లో ఉచిత శిక్షణ ఇస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు నేరుగా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో కానీ.. సెల్ నెంబర్లు 9494452267, 9000058102లో సంప్రదించాలని శశాంక తెలియజేశారు.

'వెలుగు'లోకి వస్తున్న అక్రమాలు!

స్త్రీనిధి రుణాలు అవకతవకలపై విచారణ

ఆంధ్రజ్యోతి వార్తతో కదిలిన విజిలెన్సు అధికారులు



డ్వాక్రా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న అధికారులు

పిఠాపురం రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): వెలుగు సంస్థలో అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. స్త్రీనిధి రుణాల స్వాహాపర్వంపై విచారణకు అధికార యంత్రాంగం కదిలింది. ఈనెల 14న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వెలుగు చూసేనా కథానానికి స్పందించి విజిలెన్సు బృందం తనిఖీలు చేస్తుంది. ఇందులో భాగంగా ఆదివారం కాకినాడ జిల్లా పిఠాపురం మండలం వెల్దుర్తి, బి.కొత్తూరు గ్రామాల్లో స్త్రీ నిధి రుణాలపై విచారణ చేపట్టారు. గ్రామంలో రుణాలు తీసుకుని గత రెండేళ్లుగా చెల్లించని మొండి బకాయిలపై ఆరా తీశారు. పాత వీవోఏ పద్మ చేసిన అవకతవకలు ఒక్కొటిగా బయటపడడంతో విచారణ మరింత ముందుకెళ్లింది. బి.కొత్తూరులో సుమారు రూ.19లక్షలు మొండి బకాయిలున్నాయని, వెల్దుర్తిలో రూ.8లక్షలు ఉన్నట్లు గుర్తించారు. వీటి వసూళ్లకై విజిలెన్సు రికవరీ బృందం వెళ్లగా అనేక అక్రమాలు బయటపడుతున్నాయి. సభ్యులు ఒకరైతే రుణం పొందింది మరొకరని, రుణాలు తీసుకుని చెల్లించినప్పటికీ బకాయిలు ఇంకా చూపిస్తున్నాయనే విషయాలు అధికారులు విచారణలో బయటకొచ్చాయి. కార్యక్రమంలో స్రీనిధి డీజీఎం శ్యామల, సెర్ప్ స్త్రీనిధి మేనేజర్లు భవానీ, కస్తూరి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్‌లో పరిచయం.. హోటల్‌లో అత్యాచారం!

వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

సీతానగరం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురానికి చెందిన 17 ఏళ్ల బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన గడుసుల నాగ వెంకటేష్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ డి.రామ్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. బాలిక ఇంటర్ చదివి విశాఖపట్నంలో ఎయిర్ హోస్టెస్‌గా శిక్షణ తీసుకుంటుంది. వాట్సాప్ ద్వారా నాగ వెంకటేష్‌తో పరిచయం ఏర్పడింది. ఆమెను పలుమార్లు విశాఖపట్నం తీసుకెళ్లడం చేసేవాడు. పరిచయం పెరగడంతో హైదరాబాద్‌లో ఇంటర్వ్యూ ఉందని చెప్పాలని వెంకటేష్ ఒత్తిడి మేరకు బాలిక తల్లిదండ్రులతో హైదరాబాద్‌లో ఇంటర్వ్యూ ఉందని చెప్పించి అక్కడకు తీసుకెళ్లాడు. హైదరాబాద్ ఎల్‌బీనగర్‌లో గత నెల 31 నుంచి వారిద్దరు హోటల్‌లో ఉన్నారు. శారీరకంగా కలవడానికి ఒత్తిడి చేయడంతో బాలిక తిరస్కరించింది. సామాజిక మాధ్యమాల్లో ఫోటోలు అప్‌లోడ్ చేస్తానని బాలికను వెంకటేష్ బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. తిరిగి ఈనెల 3న ఇంటికి చేరగా తల్లిదండ్రులకు బాలిక విషయం చెప్పడంతో వెంకటేష్ ఇంటి వద్దకు వెళ్లారు. వెంకటేష్ తల్లి కులంపేరుతో దూషిస్తూ దుర్భాషలాడింది. దీంతో ఆదివారం బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటేష్‌తో పాటు అతడి తల్లిపైన కేసు నమోదు చేశామని.. నార్త్‌జోన్ డీఎస్పీ శ్రీకాంత్ దర్యాప్తు చేస్తారని ఎస్‌ఐ పేర్కొన్నారు.

కంప్యూటేషనల్ థింకింగ్ ప్రాథమిక నైపుణ్యం

జేఎన్టీయూకే, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం ప్రపంచంలో కంప్యూటేషనల్ థింకింగ్ ఒక ప్రాథమిక నైపుణ్యమని విద్యార్థుల్లో సమస్యలను పరిష్కరించే శక్తిని పెంచుతుందని డీవీఎస్ఎం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ డి.హరిప్రసాద్ తెలిపారు. జేఎన్టీయూకే వర్సిటీలోని యూసీఈకే సెమినార్ హాల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్లు, యూసీఈకే, డీవీఎస్ఎం ట్రస్ట్ సంయుక్తంగా ఆదివారం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హరిప్రసాద్ మాట్లాడుతూ నేర్చుకున్న అంశాలను పాఠశాలల విద్యార్థులతో పంచుకుంటే వారు చిన్న వయస్సులోనే నూతన ఆలోచనలతో ముందుకుసాగగలరన్నారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ జి.శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలు విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకుల ఉన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ హరిప్రసాద్

26 నుంచి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాలు

రాజానగరం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): సంతాన ప్రదాతగా భక్తుల పూజలందుకుంటున్న రాజానగరంలోని శ్రీవల్లీ దేవసేన సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి 99వ షష్ఠి ఉత్సవాలను ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ గౌరవాధ్యక్షుడు కంకటాల సత్తిపండు మాట్లాడుతూ ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయన్నారు.తొలిరోజు రాత్రి స్వామివారి కళ్యాణం జరుగుతుందన్నారు. ఆర్యవైశ్య సంఘ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

‘బీసీలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలి’

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): బీసీలకు చట్టసభల్లో 33 శాతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాజమండ్రి అధ్యక్షుడు బిల్డర్ చిన్న, జిల్లా ఇన్‌చార్జి ముచ్చకర్ల సత్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం రాత్రి స్థానిక మంగళవారపుపేట జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో బిల్డర్ చిన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మేరక బీసీ లకు 33శాతం, స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని, అందుకోసం సమగ్ర బీసీ కులాల జనగణన జరిపించాలని కోరారు. కార్యక్రమంలో వెన్నా సత్యనారాయణ, బొక్కా సింహాచలం, వల్లూరి వీర వెంకట్రావు, బూరా కనకలింగేశ్వరరావు, దువ్వాడ గౌరీశంకర్, సానబోయిన మునేశ్వరరావు, కటకం చిన్న, కోసన అర్జునరావు పాల్గొన్నారు.

మహాదేవమణికి స్వర్ణ గండపెండేర సత్కారం


మహాదేవమణికి స్వర్ణ గండపెండేర సత్కార దృశ్యం

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): స్థానిక వీరభద్రపురంలోని తత్వదర్శిని సత్సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధనలో భాగంగా ప్రవచనకర్త, అవధాన ప్రాచార్య ధూళిపాళ మహాదేవమణికి ఆదివారం స్వర్ణ గండపెండేర సత్కారం జరిగింది. 22 సంవత్సరాలుగా ప్రతీ ఆదివారం క్రమం తప్పకుండా సత్సంగాన్ని ఏర్పాటు చేసి ప్రవచనాది కార్యక్రమాలు నిర్వహిస్తూ ఒక గురువుగా అందరినీ ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తున్నందున భక్తులు కృతజ్ఞత పూర్వకంగా, మహాదేవమణి దంపతులను స్వర్ణ గండపెండేరంతో సత్కరించారు. సాధుమాతలు ఆశీర్వదించారు.శతావధాని తాతా సందీప్ శర్మ రచించిన పద్యపత్రాన్ని వినిపించారు. కార్యక్రమంలో సత్సంగ సభ్యులు సూర్యచంద్రరావు, పి.ప్రసాద్, శ్రీనివాసరావు, రాఘవ, వీరభద్రరావు, పి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

తలసీమియా చిన్నారులకు ఎమ్మెల్యే బత్తుల బాసట

రాజానగరం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): వైజాగ్ నుంచి ప్రైవేట్ ట్రావెల్ బస్సులో బెంగుళూరు వెళ్తున్న తలసిమియా చిన్నారులకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బాసటగా నిలిచారు. రాజానగరం హైవేపై ఆదివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సుమారు 50 మంది తలసేమియా చిన్నారులు వైజాగ్ నుంచి బెంగళూరు వెళ్తున్నారు. మార్గమధ్యంలో రాజానగరం సమీపంలోకి వచ్చే సరికి బస్సు బ్రేక్ డౌన్ అయ్యింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల సంఘటనా స్థలానికి చేరుకుని చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. వారికి పండ్లు, తాగునీరు, భోజన వసతి కల్పించారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు


రంగంపేటలో పేపర్ క్రాఫ్టులు తయారు చేసిన విద్యార్థులు

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి) జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గౌతమీ గ్రంథాలయంలో విద్యార్థులకు తెలుగు శతక పద్య పోటీలు నిర్వహించారు. తొలుత గ్రంథాలయ ఆవరణలోని సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలలు వేశారు. పీవీఎస్ కృష్ణారావు అధ్యక్షతన పీవీ రాంబాబు, ముంగిడి సూర్యనారాయణ నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఘంటా శ్రీదేవి పాల్గొన్నారు. స్థానిక సీతంపేట గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి డి.వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి చెక్కా తాతారావు, ప్రముఖ మెజిషియన్ ఖమ్మంపాటి శ్రీనివాసరావు, ఎ.కృష్ణశర్మ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మ్యాజిక్ షో నిర్వహించిన శ్రీనివాసరావును సన్మానించి, మెమెంటోను బహూకరించారు. మెయిన్ రోడ్‌లోని కందుకూరి వీరేశలింగం పుర మందిరంలో ఉన్న జూబ్లీ లైబ్రరీ అండ్ రీడింగ్ రూంలో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ కార్యదర్శి ఆకుల వీర్రాజు, రెడ్డి రాజు,లంక సత్యనారాయణ, నరవ గోపాలకృష్ణ, లైబ్రరియన్ వీటీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

రంగంపేట: స్థానిక శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎస్.రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో పేపర్‌క్రాఫ్ట్ పోటీలు (పనికిరాని వస్తువులతో ఉపయోగపడే వస్తువుల తయారీ) నిర్వహించారు.ఆర్యవైశ్య అధ్యక్షుడు వజ్రపు వెంకటరమణ మాట్లాడుతూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు.పోటీల్లో స్థానిక జడ్పీ హైస్కూల్, పాఠశాలలు, కళాశాల విద్యార్థులు 75 మంది పాల్గొన్నారని లైబ్రేరియన్ చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు ఉండవిల్లి మాణిక్యం,క్రాఫ్ట్ టీచర్ బి.లక్ష్మి, టేకుమూడి శ్రీనివాసు, ఎం.సాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23న నృత్య మహోత్సవం

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ఈ నెల 23న తాడితోట జంక్షన్ సంహిత కన్వెన్షన్ హాల్‌లో నృత్య మహోత్సవం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఆదివారం తెలిపారు.పలువురు నాట్యాచార్యులు, నృత్య కళాకారులు పాల్గొని కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం, నవ జనార్దన పారిజాతం వంటి నృత్యాలు ప్రదర్శిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం నాట్య రంగంలో విశేష సేవలందించిన ప్రసిద్ధ నాట్య పండితుడు సప్పా దుర్గాప్రసాద్ అందించే సప్పా ఎక్సలెన్స్ అవార్డ్-2025 ఆహ్వాన పత్రాన్ని ఆదివారం స్థానిక నటరాజ పీఠంలో సంస్థ గౌరవాధ్యక్షులు జక్కంపూడి విజయలక్ష్మి, పీవీబీ సంజీవరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తలా రామకృష్ణ, పలువురు నాట్యాభిమానులు పాల్గొన్నారు.

మద్యంలో కల్తీని నిరూపిస్తే రూ.5 లక్షల పరిహారం

అనపర్తి షాపుల యజమానుల మీడియా సమావేశంలో టీడీపీ నాయకుడు కృష్ణారెడ్డి

అనపర్తి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్యం షాపుల్లో కల్తీ మద్యం విక్రయాలు సాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు నిరూపిస్తే రూ.5 లక్షల పరిహారం చెల్లించేందుకు బ్రాందీ షాపుల యజమానులు సిద్ధంగా ఉన్నారని టీడీపీ నాయకుడు మల్లిడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం అనపర్తిలోని ప్రెస్‌క్లబ్‌లో బ్రాందీ షాపుల యజమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్రంలో ఎక్కడో జరిగిన కల్తీ మద్యం అనపర్తిలో జరుగుతున్నట్టు ఆరోపించడం అవాస్తవమన్నారు. ఇకనైనా ఆరోపణలు చేసే ముందు ఆలోచన చేయాలని మాజీ ఎమ్మెల్యేకు హితవు పలికారు. సమావేశంలో జాస్తి రాంబాబు, నరేంద్ర చౌదరి, గొలుగూరి భాస్కరరెడ్డి, వీర రాఘవరెడ్డి, దుర్గారెడ్డి పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

రంగంపేట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): బాలిక అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ ఎస్.శివప్రసాద్ ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎస్టీ రాజాపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి దుర్గాప్రసాద్ తన 17ఏళ్ల కుమార్తె సరదా రాజానగరం దివ్య కాలేజీలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతోందని, ఈ నెల 15న ఉదయం 9 గంటలకు కళాశాలకు వెళ్తున్నానని చెప్పి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదన్నారు. పరిసర గ్రామాలు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలియలేదని దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నమన్నారు. బాలిక ఆచూకీ తెలిసినవారు రంగంపేట ఎస్.ఐ 94409 04854, అనపర్తి సీఐ 94407 96538 నెంబర్లకు ఫోన్ చేసి తెలిపాలని ఎస్ఐ పేర్కొన్నారు.

సంతాన ప్రాప్తిరస్తు సినిమా బృందం సందడి

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు16(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం సూర్య మినీ థియేటర్‌లో ఆదివారం రాత్రి సంతాన ప్రాప్తిరస్తు సినిమా బృందం సందండి చేసింది. మధుర శ్రీధర్‌రెడ్డి, నిర్వి హరిప్రసాద్ నిర్మించిన సంతాన ప్రాప్తిరస్తు సినిమా యూనిట్ విజయోత్సవ యాత్రలో భాగంగా రాజమహేంద్రవరం వచ్చిన బృందం ఆదివారం రాత్రి ఫస్ట్‌షో మధ్యలో థియేటర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా హీరో విక్రాంత్ సందడి చేసి ప్రేక్షకులను పలుకరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదలై థియేటర్లలో ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. సినిమా బాగుంటే మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండన్నారు. ఈ సినిమాకు సంగీతాన్ని సునీల్ కశ్యప్ అందించారని సినిమాటోగ్రఫీ మహిరెడ్డి పండుగల, ఎడిటర్ సాయికృష్ణ గానాల వ్యవహరించారని, హీరోయిన్ చాందినిచౌదరి, వెన్నల కిషోర్, మురళీధర్ గౌడ్, తరుణ్ భాస్కర్ నటించారని తెలిపారు.


విలేకరులతో మాట్లాడుతున్న హీరో విక్రాంత్


కమ్మ మహాజన వన సమారాధనలో కోలాటం నిర్వహిస్తున్న బాలికలు

కార్తీక వనసమారాధనలతో..

సమసమాజ స్థాపన!

- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి
- పలుచోట్ల ఘనంగా వనభోజనాలు
- సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉల్లాసంగా గడిపిన చిన్నాపెద్ద


కమ్మ మహాజన వనసమారాధనలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ పురందేశ్వరి

దివాన్‌చెరువు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నేటి యువతకు కార్తీక మాస విశిష్టతను, వనసమారాధనల ప్రాధాన్యతను తెలియజేయాలని తద్వారా సమసమాజ స్థాపనకు కృషి చేసే అవకాశం ఉంటుందని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. లాలాచెరువు సమీపంలోని గోదావరి మహాపుష్కర వనంలో రాజమండ్రి శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ యాదవులందరూ తనకు ఆత్మబంధువులని అన్నారు. మరో అతిథి బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ టీడీపీ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు యాదవులకు పదవుల కేటాయింపులో పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ జాతి ఐక్యంగా ఉండాలని, కలసికట్టుగా జీవించాలన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ మాట్లాడుతూ యాదవులకు దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల కేటాయింపులు జరగడంలేదని, నామినేటెడ్ పదవులలోనైనా న్యాయం చేయాలని కోరారు. మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ హిందూ సమాజానికి ఆరాధ్యుడైన శ్రీకృష్ణుడు జన్మించిన యాదవ కులంలో పుట్టడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, టీడీపీ సీనియర్ నాయకుడు గన్ని కృష్ణ, రాష్ట్ర యాదవ అభివృద్ధి సంక్షేమ సంస్థ డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు, నాయకులు నక్కెళ్ల బాబూరావు, అంకం గోపి, బర్ల సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే జబర్దస్త్ టీమ్ అప్పారావు, సుధాకర్, వినోదిని, నవీన్ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేలాది మంది సంఘీయులు హాజరై వనభోజనాలు చేశారు. రోజంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు.

క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో..

దివాన్‌చెరువులోని డీబీవీ రాజు టౌన్‌షిప్ లోని తోటలో రాజమమహేంద్రవరం క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో వనసమారాధన జరిగింది. సమితి అధ్యక్షుడు డీబీవీ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జీజీయూ చాన్సలర్ చైతన్యరాజు, మినర్వా విద్యా సంస్థల అధినేత డి.రమేష్‌రాజు తదితర క్షత్రియ ప్రముఖులు విచ్చేసి క్షత్రియుల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు విషయాలను వివరించారు. కార్యక్రమంలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఏఎస్పీ అల్లూరి వెంకటసుబ్బరాజు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ డీవీ కృష్ణంరాజు, మంతెన కేశవ రాజు, మంతెన సత్యనారాయణరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. విశాఖకు చెందిన యాంకర్స్ పాకలపాటి సోదరిమణులు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలకు, పెద్దలకు నిర్వహించారు.

దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): రాజమండ్రి దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చెరుకూరి గార్డెన్స్‌లో కార్తీక వనసమారాధన జరిగింది.రొబ్బి విజయశేఖర్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు ఆట పాటలతో రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో కాలెపు సత్యరానారాయణమూర్తి, గంపా సోమలింగేశ్వరరావు, పుచ్చల రామకృష్ణ, బళ్లా శ్రీనివాసరావు, కేకే సంజీవరావు, ద్వార పార్వతీసుందరి, చింతా చలపతి పాల్గొన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా భట్రాజుల సంఘం, పట్టణ భట్రాజుల సంఘం సంయుక్తంగా ఏవీ అప్పారావు రోడ్డులోని వినాయక ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వనసమారాధనకు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విచ్చేసి సంఘీయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ పూర్వకాలం నుంచి నేటి వరకు శ్రీ రామరాజ భూషణుడు, కాసుల పురుషోత్తమ కవి ఆస్థాన కవులుగా ఎంతో పేరు తెచ్చుకున్నారని, భట్టు దీవెన.. బ్రహ్మ దీవెనగా భావించేవారన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే వాసు, ఎమ్మెల్సీ సోము మాట్లాడుతూ ప్రతీ ఇంటా విద్యను ఉన్నత స్థాయిలోకి పెంచుకోవాలని, భట్రాజు సంఘీయులకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో సేవా రత్న లోల భట్టు శ్రీనివాసరాజు, చల్లగాలి వెంకటరామరాజు, చిట్టిమనేని వెంకటరాజు, లోలభట్టు భగీరథ రాజు, సరికొండ నరసింహరాజు, బీహెచ్ రమాదేవి, నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ఆరామద్రావిడ సంఘం ఆధ్వర్యంలో..

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర ఆరామద్రావిడ సంక్షేమ సేవా సంఘం కార్తీక వనసమారాధన నగర శివార్లలోని కాటూరి గార్డెన్స్‌లో జరిగింది. ఉదయం ధాత్రి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమలాపురానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ తాతపూడి సాంబమూర్తి, ఇంజరం గ్రామానికి చెందిన ‘ప్రవచన కోకిల’ ఓలేటి బంగారేశ్వరశర్మ, రాజమహేంద్రవరం పందిరి మహాదేవుడు కోటిలింగాల సత్రం డైరెక్టర్ కాకరాల పవన్‌కుమార్‌లను సత్కరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో సందడిగా గడిపారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

కోరుకొండ, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూరుగుపూడి వద్ద తోటలో సీతారామభార్గవ గాయిత్రి బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధనకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విచ్చేసి ఉసిరి చెట్టు వద్ద పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుడు వన సమారాధనకు వచ్చినప్పుడు మండల బ్రాహ్మణ సంఘానికి రూ.5 లక్షలు ఇస్తానని వాగ్దానం చేశానని, గత మార్చిలో అందజేద్దామనుకున్నానని, అయితే మండల బ్రాహ్మణ సంఘం రెండుగా చీలిపోయిందని, ఇరు సంఘాల పెద్దలు కూర్చుని ఎవరికి ఇవ్వాలో చెబితే ఆ రూ.5 లక్షలు వారికి ఇస్తానన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కంటే నాగ కేశవరావు, సీతారామ భార్గవ, వైసీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, క్రొవ్విడి సత్రాజు, నీరుకొండ బాబ్జి పాల్గొన్నారు.

కమ్మ మహాజన ఆధ్వర్యంలో..

రాజమహేంద్రవరం సిటీ/రూరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం పద్మావతి నగర్‌లో కమ్మ(కాకతీయ) మహాజన కార్తీక వన సమారాధన జరిగింది. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి కమ్మ సంఘీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత ఉసిరి చెట్టు వద్ద పూజలు చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి వాసు, వేగుళ్ల జోగేశ్వరరావు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, టీటీడీ సభ్యుడు అక్కిన మునికోటేశ్వరరావు, గన్ని కృష్ణ, జీఎస్‌ఎల్ చైర్మన్ గన్ని భాస్కరరావు, కంటిపూడి గ్రూప్స్ అధినేత కంటిపూడి సర్వారాయుడు, పెందుర్తి అభిరామ్, ఆళ్ల గోవింద్, ఆరుమిల్లి ప్రసాద్, జాస్తి మూర్తి తదితరులు విచ్చేశారు. సంఘీయులంతా ఆటపాటలతో గడిపారు. ఈ సందర్భంగా లక్కీడిప్‌లు నిర్వహించారు.

అనపర్తి ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో..

అనపర్తి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): అనపర్తిలో ఏరియా ఆసుపత్రి వైద్యుల బృందం ఏర్పాటు చేసిన వన సమారాధనలో వైద్యులు, సిబ్బంది ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పలు ఆటల పోటీలు నిర్వహించారు. సూపరిండెంట్ డాక్టర్ తాడి రామగుర్రెడ్డి నిత్యం వైద్య వృత్తిలో అనేక ఒడిదుడుకులకు లోనవుతూ ఉండే వైద్యులకు ఇది మంచి ఆట విడుపు వంటిదన్నారు. కార్యక్రమంలో వైద్యులు తరుణ్, ప్రదీప్‌సుందర్, డేవిడ్, కిరణ్ ప్రకాష్, నీలిమ, చంద్రావతి, రాంబాబు, లక్ష్మి డీహెచ్‌ఎస్ సభ్యులు అన్నవరం, దాకే దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కడియం: వనసమారాధనలో భాగంగా మాజీ సైనికాధికారి, ఆధ్యాత్మికవేత్త పెయ్యల కృష్ణశాస్త్రి తన శిష్యులతో కలిసి ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ నర్సరీని సందర్శించారు. ఆయనను మార్గాని సత్కరించారు. కృష్ణశాస్త్రి ప్రస్తుతం గాదాలమ్మ నగర్‌లో భక్తులకు సేవలందిస్తున్నారు. కృష్ణశాస్త్రి మాట్లాడుతూ దేశసేవ, దైవసేవ, తల్లిదండ్రుల సేవ సమంగా చేసినపుడే జీవితానికి ఓ పరమార్థం ఉంటుందన్నారు.


భట్రాజుల వనమహోత్సవంలో పూజలు చేస్తున్న దృశ్యం


డాక్టర్ సాంబమూర్తి దంపతులను సన్మానిస్తున్న ఆంధ్ర ఆరామద్రావిడ సంఘం సభ్యులు


బూరుగుపూడిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల

భక్తులతో పోటెత్తిన ఆలయాలు


బిక్కవోలులో లక్ష్మీగణపతి దర్శనానికి బారులు దీరిన భక్తులు

బిక్కవోలు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం ఆఖరి ఆదివారం కావడంతో బిక్కవోలులోని ప్రాచీన ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ఉదయం నుంచి బిక్కవోలులోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయం లోపల నుంచి ఆలయం బయట వరకూ బారులు తీరిన భక్తులు స్వామి చెవిలో కోర్కెలు చెప్పడానికి పోటీపడ్డారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకెళ్ల భాస్కర్ అన్న ప్రసాదాన్ని అందించారు. అనంతరం భక్తులు గ్రామంలో శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరున్ని, గోలింగేశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. ఆపై ఇళ్లపల్లిలోని 108 స్తంభాల గుడిలోని పాదరస లింగాన్ని దర్శించుకున్నారు.

కార్తీక దీపోత్సవం

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం ఆవరణలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, సౌభాగ్యలక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యుల అధ్వర్యంలో కార్తీక దీపోత్సవం కన్నుల పండువగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని దీపాలు వెలిగించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వాకచర్ల కృష్ణ, రొక్కం త్రినాథ్, పెదిరెడ్ల శ్రీనివాస్, నీలం గణపతి, గాడాల శ్రీను, తలుపూరి ప్రసాద్, యతిరాజ్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి ప్రత్యేక పూజలు

కోరుకొండ, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): మండలం నర్సాపురంలో శ్రీ వల్లి దేవ సేన సమేత శివ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధన చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నరసన్న కొండపై కార్తీక దీపోత్సవం

కోరుకొండ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీక ద్వాదశి సందర్భంగా కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి కొండ వద్ద ఆదివారం రాత్రి ఆలయ అనువంశక ధర్మకర్త పరాసర రంగరాజ భట్టర్ స్వామి దంపతులు కార్తీక దీపాలను వెలిగించారు. కాగా 26 రోజులుగా స్వామివారి కొండ వద్ద కార్తీక దీపాలను భక్తులు వెలిగిస్తున్నారు. నిత్యం భక్తులకు అన్నసాదాలు అందజేస్తున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రేపు మహారుద్ర హోమం

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): శ్రీ వివేకానంద సనాతన ధర్మ ప్రచార సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక బహుళ చతుర్దశి మాసశివరాత్రి సందర్భంగా ఈ నెల 18న మహారుద్ర హోమం నిర్వహించనున్నట్టు వంశపారంపర్య ధర్మకర్తల కాకి నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక గోదావరి గట్టు లాంచీల రేవు వద్ద అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి భవనంలో తొయ్యేటి సీతారామశర్మ పురోహితుల ఆధ్వర్యంలో జరుగుతుందని చెప్పారు.

రాజమహేంద్రవరం

అభివృద్ధి పైనే దృష్టి: వాసు

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు16(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం సమగ్ర అభివృద్ధి పైనే తమ పూర్తి దృష్టి సారించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆదివారం సాయంత్రం ఓ ప్రకటనలో తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నగరంలో ప్రణాళికాబద్ధంగా పనులు చేస్తున్నామన్నారు. మేజర్ డ్రెయిన్లలో సిల్టు తొలగింపునకు చర్యలు తీసుకున్నామన్నారు. మెయిన్ రోడ్డుకు అనుసంధానంగా ఉన్న వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. ప్రస్తుతం నగరంలో రూ.270 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గత పాలకులు చేసిన అనాలోచిత పనుల వల్ల నగరంలో చాలా సమస్యలు ఉత్పన్నమైతే వాటిని సరిచేస్తున్నామన్నారు. పుష్కరాల నాటికి నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుదామన్నారు.

ఎస్‌కేఆర్ మహిళా డిగ్రీ

కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): స్థానిక కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2025 విద్యాసంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు కోరుతున్నట్టు ప్రిన్సిపాల్ పి.రాఘవకుమారి తెలిపారు. కళాశాలలో ప్రస్తుతం బీఏ(స్పెషల్ ఇంగ్లీష్, స్పెషల్ తెలుగు, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్), బీఎస్సీ (మేథమెటిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ), బీ.కామ్(జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్) కోర్సుల్లో కొద్ది సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఏ కళాశాలలోనూ సీటు రాని విద్యార్థులు, అలాగే, తమ కళాశాలలో వేరే కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకొనే విద్యార్థులు ఈ నెల 17వ తేదీ నుంచి 20వ తేదీ లోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు నెంబరు 93986 77385ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

కోరుకొండ, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): కోరుకొండ దేవుని కోనేరు వద్ద శ్రీ భూ సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కల్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన అన్న సమారాధనకు విచ్చేసిన విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు రూ.2 లక్షలు విరాళం అందజేశారు. భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. అంతకుముందు ఆయన ఆలయంలో స్వామికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుడు పలకం వెట్టి శ్రీను దంపతులు శ్రీనివాసరావును సత్కరించి స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామి కండువాలు, రవికలను అందజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ కర్రి లక్ష్మిసరోజ వీరగణేష్ దంపతులు, ఆలయార్చకులు, భక్తులు పాల్గొన్నారు.


పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బిక్కవోలు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): కొంకుదురు ప్రాథమికోన్నత పాఠశాలలో 1986-87 ఏడో తరగతి బ్యాచ్ విద్యార్థులు కుటుంబ సభ్యులతో ఆదివారం నిర్వహించిన 41వ కార్తీక వనమహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ బ్యాచ్‌లోని వివాహ రజతోత్సవం జరుపుకుంటున్న తమలంపూడి సత్యానారాయణరెడ్డి గాయత్రి, కర్రి వెంకటరెడ్డి వెంకటలక్ష్మి, తాడి హరగోపాల్‌రెడ్డి దేవి దంపతులను అభినందించారు. ఈబ్యాచ్ విద్యార్థులు ఎక్కడ ఉన్నా కార్తీక వనమహోత్సవంలో కలుసుకుంటారు.


కొంకుదురు యూపీ స్కూల్ 1986-87 బ్యాచ్ ఏడో తరగతి విద్యార్థులు

దుప్పట్ల పంపిణీ

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో రోడ్డు పక్కన ఫ్లాట్ ఫారాలై నిద్రించే నిరాశ్రయులు, యాచకులు పెరిగిన చలితో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రహించిన అలయన్స్ క్లబ్ జేమ్స్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా మల్టీపుల్ కోఆర్డినేటర్, ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పడాల శ్రీనివాస్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం రాత్రి నగరంలో సుబ్రహ్మణ్యమైదానం, గోదావరి బండ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో అనాథ వృద్ధులకు దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో పీడీజీ కొయ్యన కుమారి, వీడీజీ మాధవరావు, జనసేన నాయకులు, ఏపీ పేపరుమిల్లు యూనియన్ నాయకుడు ఆకుల ఈశ్వరరావు, సోషల్ వర్కర్లు నామని వాసు, దేశినీడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





రాజమహేంద్రవరంలో మంత్రి లోకేశ్ స్వాగత ఫ్లెక్సీలు

సందడే.. సందడి..



సందడే.. సందడి.. కార్తీకమాసం ఆదివారం వచ్చిందంటే ఆ జోష్ వేరు.. ఉత్సాహం ఉరకలేస్తోంది.. సంబరాల్లో మునిగితేలతారు.. అదీ ఆఖరి ఆదివారం అంటే ఎలా ఉంటుంది.. ఆ సందడే వేరు.. కార్తీకమాసం చివరి ఆదివారం కావడంతో జిల్లావ్యాప్తంగా వనసమారాధనలు జరిగాయి. ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. చిన్నా పెద్దా అంతా ఆడారు.. పాడారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆనందంగా గడిపారు..వాళ్ల జోష్‌కు నాయకులు తోడయ్యారు. మంత్రి కందుల దుర్గేష్ ,రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు వనసమారాధనల్లో పాల్గొని మేమున్నాం.. మీ సంక్షేమం చూస్తామంటూ భరోసా ఇచ్చారు..

ఉసిరిచెట్టుకు పూజ చేస్తున్న ఎంపీ పురందేశ్వరి

ఎమ్మెల్యేలు గోరంట్ల, ఆదిరెడ్డి వాసు

రామచంద్ర యాదవ్, ముప్పిడి

కార్తీక వనసమారాధనకు హాజరైన నాయకులు, జనం..చిన్నారుల ఆటాపాటా

కృష్ణుడి వేషం వేసి..నాన్న వెలుగులోకి వచ్చారు..

ఎంపీ పురందేశ్వరి

శ్రీకృష్ణుడిని మా నాన్న ఎన్‌టీఆర్ వెలుగులోకి తీసుకురాలేదు. కృష్ణుడి వేషం వేసి ఆయన వెలుగులోకి వచ్చారని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.లాలాచెరువు సమీపంలోని గోదావరి మహాపుష్కరవనంలో శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్తీక వనసమారాధనకు విచ్చేసిన ఆమె మాట్లాడారు. ఒక నాయకుడు స్టేజ్‌పై శ్రీకృష్ణుడిని ఎన్‌టీఆర్ వెలుగులోకి తెచ్చారని చెప్పడంపై ఆమె పైవిధంగా స్పందించారు. బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్రంలో బీసీవై భరోసాయాత్ర చేపడతామన్నారు. రాష్ట్రంలో 85 శాతం పైగా ఉన్న బలహీన వర్గాల అభివృద్ధి కోసం, అధికారం కోసం 40 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటానికి ఫలితం వస్తుందన్నారు. ఆ దిశగా బీసీవై పార్టీ పోరాటం చేస్తోందని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నుంచే ఈ రాజకీయ మార్పు ప్రారంభం అవుతుందన్నారు.

20న మంత్రి నారా లోకేశ్ రాక

రాజమహేంద్రవరం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఈనెల 20వ తేదీన రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారు. మొదట ఈ నెల 17, 18 తేదీల్లో పర్యటిస్తారని సమాచారం అందింది.కానీ షెడ్యూల్ మారినట్టు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆదివారం తెలిపారు.20న ఉదయం 9 గంటలకు మధురపూడి విమానాశ్రయానికి చేరుకుని నేరుగా ఆర్ట్సకాలేజికి వచ్చి నూతన భవనాలను ప్రారంభిస్తారు.అనంతరం ఆదికవి నన్నయ వర్సిటీలో నిర్మించిన భవనాలను ప్రారంభిస్తారు.ఆ రోజు సాయంత్రం చెరుకూరి కల్యాణ మండపంలో జరిగే సిటీ టీడీపీ విస్తృత సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. లోకేశ్ పర్యటన సందర్భంగా పెద్దఎత్తున ఫ్లెక్సీలు వెలిశాయి.

ఎనీవేర్.. అవినీతి!



కరప్షన్‌కింగ్‌లు..రిజిస్ట్రార్లు

కొందరు మారరంతే.. మామూళ్ల మత్తులో జోగుతారు.. తప్పయినా ధైర్యంగా చేసేస్తారు. ఏదైనా సరే వీళ్ల నోటి నుంచి వచ్చే మాట.. నాకేంటి..!? ఎందుకంటే చేయి తడిపితేనే కానీ పెన్ను కదపరు.. చేయి తడపలేదంటే ఏదో వంక పెడతారు.. చేయాల్సిన పని ఆపేస్తారు.. నెలల తరబడి తిప్పుకుంటారు.. రోజుకు తక్కువంటే రూ.50 వేలపైనే వెనకేస్తారు.. ఇంతకీ మారనిది ఎవరంటారా.. సబ్‌రిజిస్ట్రార్లు.. నిత్యం మామూళ్ల మత్తులో జోగేది వీళ్లే మరి..

తూర్పుగోదావరి జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి అమ్మాయిలు మాత్రమే ఉండడంతో ఒక అబ్బాయిని దత్తత తీసుకున్నాడు. కుమార్తెలకు పెళ్లిళ్లు చేసి.. ఆస్తి మొత్తం దత్తపుత్రుడికి రాసిచ్చేశాడు. ఆ తర్వాత అతను చనిపోయాడు. తండ్రి గిఫ్ట్‌గా ఏదైనా ఆస్తి రిజిస్ట్రేషన్ చేసి చనిపోతే అది రద్దు చేసే అధికారం ఉండదు. కానీ ఆ రిజిస్ట్రేషన్ రద్దు చేసేశారు. ఇది ఎలా జరిగిందనేది అందరికీ ఆశ్చర్యమే. ఎనీవేర్ రిజిస్ట్రేషన్‌లో లొసుగుల వల్ల ఇటువంటి తప్పులు జరుగుతున్నాయి.

గత వైసీపీ హయాంలో గోపాలపురంలో ప్రభుత్వానికి, ప్రైవేట్ వ్యక్తుల మధ్య వివాదాస్పదంగా ఉన్న భూమిని వైసీపీ నేతలు తక్కువ ధరకు కొనుగోలు చేసి కొవ్వూరు, కోరుకొండ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకోవడమేగాకుండా డబుల్ రిజిస్ట్రేషన్లు చేసేశారు. సర్వే నెంబర్ ముందు ఏదో ఒక అక్షరం పెట్టి కానిచ్చేశారు. ఉదాహరణకు సర్వే నెంబర్ 11/1 ఉంటే ఆ పేరుతో అప్పటికే రిజిస్ట్రేషన్ అయితే సర్వే నెంబర్ 11/1ఎ అని మార్చి డబుల్ రిజిస్ట్రేషన్లు చేసేశారు. డాక్యుమెంట్ రైటర్ నుంచి మొదలుపెట్టి సబ్‌రిజిస్ట్రార్ వరకూ మామూళ్లు ఇచ్చుకుంటూ మనది కాని ఆస్తి కూడా ఇవాళ మనదైపోతోంది. రాజమహేంద్రవరం భాస్కర్‌నగర్‌లో ఇటువంటి రిజిస్ట్రేషన్లు కోకొల్లలు..

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌లుగా మారిపోయాయి. మామూళ్లు లేనిదే పనిజరగని ప్రభుత్వ కార్యాలయం ఏదైనా ఉందంటే అది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమే. అయినా మన ఏసీబీ అధికారులకు ఎందుకో కనబడదు. ఎందుకంటే అక్కడ అవినీతి ఉండడంతో కళ్లెదుటే అవినీతి జరుగుతున్నా పట్టించుకోరు. కనీసం కన్నెత్తి చూసే ధైర్యమూ చేయరు. జిల్లా కేంద్రాల్లో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ప్రతిరోజూ సబ్ రిజిస్ట్రార్ రూ.లక్షపైనే అదనంగా ఇంటికి తీసుకెళతాడనేది ఒక ఉద్యోగి చెప్పిన మాట. అయినా ఏసీబీ అధికారులకు పట్టదు. జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్లు చాలా తెలివిగా ఉంటారు. ఏ రూపాయి వారి వద్ద పెట్టుకోరు. వారికి బ్రోకర్లు ఉంటారు. ఎక్కువ రిజిస్ట్రేషన్లు తెచ్చే లేఖరితో ఎక్కువ మంతనాలు సాగిస్తారు. వారు ఏం చెబితే అది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరిగి తీరుతుందంతే.

- సబ్ రిజిస్ట్రార్‌కు మామూళ్లు చెల్లించాల్సిందే
- ఒక్కో రిజిస్ట్రేషన్‌కు 2 శాతం లేదా 3 శాతం
- ఏదైనా తప్పు దొర్లితే మామూళ్లు అధనమే
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పెరిగిన దోపిడీ
- రోజూ అధనంగా లక్షలు.. వేలు
- అయినా కన్నెత్తి చూడని ఏసీబీ

మామూళ్లు.. మామూలే..

రిజిస్ట్రేషన్ ఏదైనా సరే మామూళ్లు ఇవ్వాల్సిందే. కేవలం భూములు కొనుగోలు, అమ్మకాల రిజిస్ట్రేషన్లే కాదు. గిఫ్ట్, తనఖా, పూర్వపు ఆస్తి పంపకాలు, మ్యారేజి రిజిస్ట్రేషన్లు, జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ, సేల్ అగ్రిమెంట్ కమ్ జీపీ, లీజ్ డీడ్, వీలునామా, చెల్లు రశీదులు ఇలా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అనేక లావాదేవీలు జరుగుతుంటాయి. ఏ రిజిస్ట్రేషన్ అయినా చేయి తడపాల్సిందే. రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్ అయిన తర్వాత అవినీతి తగ్గిపోతుందని అందరూ అనుకున్నారు. ప్రభుత్వాలు విస్తృత ప్రచారం చేశాయి. కానీ ఎక్కడా తగ్గలేదు. సబ్‌రిజిస్ట్రార్‌తోపాటు, ఆఫీసులో పని చేసేవారందరికీ మామూళ్లు ఇవ్వవలసిందే. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అవినీతిలో మునిగితేలుతున్నాయి.

36 ఆఫీస్‌లు..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 36 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో 12, కోనసీమ జిల్లాలో 15, కాకినాడ జిల్లాలో 9 ఉన్నాయి. ప్రతి జిల్లాకు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం (డీఆర్) ఉంది. ఒక్కో జిల్లాలో నెలకు 6 వేల నుంచి 7వేల వరకూ రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. మొత్తం ఉమ్మడి జిల్లాలో నెలకు సుమారు 20వేల వరకూ రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ప్రతీ దానికీ మామూళ్లే. కాకినాడలో ఈ ఏడాది మార్చిలో జిల్లా రిజిస్ట్రార్ తన అసిస్టెంట్ సహా లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడంటే లంచాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుంది.

అవినీతి జరిగేదిలా..

సాధారణంగా రూ.10 లక్షల విలువ ఉన్న ఆస్తికి రిజిస్ట్రేషన్ చేయించు కోవాలంటే ప్రస్తుత విలువ ప్రకారం రూ.75,500 చలానా కట్టాలి.. డాక్యుమెంట్ రైటర్‌కి రూ.2 వేలు ఇవ్వాలి.. ఇదీ రివాజు. అంటే మొత్తం అంతా కలిపి రూ.77,500 అవుతుంది.. అయితే రూ.10 లక్షల ఆస్తి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే అన్ని ఖర్చులు కలిపి సుమారు రూ.90 వేలు పైనే అవుతుంది. ఎందుకంటే

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆమ్యామ్యా ఎంతో తెలుసా రూ.12,500. ఈ రేటు ఏం తేడాలేకపోతేనే.. కాగితాల్లో ఏదైనా తేడా ఉందో.. తేడాను బట్టి రేటు ఉంటుంది. అది ఎంతనేది చెప్పడం కష్టమే. అది సబ్ రిజిస్ట్రార్ దయపై ఆధారపడి ఉంటుంది మరి.. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ సబ్ రిజిస్ట్రార్ ఒక రేటు ఉంటుంది.. అదే 2 శాతం లేదంటే 3 శాతం.. ఏం తేడా లేకపోతే ప్రతి రిజిస్ట్రేషన్‌కి ఈ మొత్తం చెల్లించాల్సిందే. ఇది లేఖరి దగ్గరే మొదలైపోతోంది. మన తీసుకెళ్లిన ఆస్తిని బట్టి ఎంత ఖర్చవుతుందనేది లేఖరు చెప్పేస్తాడు. రూ.10 లక్షల విలువ కలిగిన ఆస్తి అయితే అన్ని ఖర్చులు కలుపుకుని రూ.లక్ష వరకూ ఖర్చవుతుందని చెబుతాడు. దీనిలో సబ్ రిజిస్ట్రార్ 2 శాతం అంటే రూ.2 వేలు.. లేదంటే 3 శాతం రూ.3 వేలు ఉంటుందన్నమాట. ఇదికాక ఆ ఆఫీస్‌లో పనిచేస్తున్న వారికి రూ.2 వేల వరకూ ఉంటుంది. ఇందులోనూ సబ్‌రిజిస్ట్రార్‌కు వాటా మామూలే. అదికాక లేఖరి ఖర్చులు.. ఇలా అన్నీ కలుపుకుంటే రూ.77,500 అయ్యే ఖర్చును మామూళ్లతో కలిసి రూ.లక్ష చేస్తారు.

నిద్దరోతున్న ఏసీబీ..

ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఉన్నతాధికారులకు కొంత వాటా ఇవ్వాలనే వాదన ఉంది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో ఏసీబీ ఆకస్మిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. చాలామంది వద్ద భారీగా అవినీతి సొమ్ము లభ్యమైంది.కానీ ఉమ్మడి గోదావరి జిల్లాలో భయం లేకుండా పోయింది. పలు జిల్లాల్లో దాడులు జరిగిన మర్నాడు ఓ సబ్‌రిజిస్ట్రార్ ఒక రిజి స్ట్రేషన్‌లో తనకు ఎంతిస్తారని నేరుగా అడగడంతో అక్కడున్న వారంతా అవాక్కవడం గమనార్హం. మొత్తం మూడు జిల్లాల్లో రోజూ రూ.లక్షల్లోనే అవినీతి జరుగుతోంది.ఇకనైనా ఏసీబీ అధికారులు ఫోన్ చేయండి పట్టుకుంటాం అన్నట్టు కాకుండా ఆకస్మిక తనిఖీలు చేసినా పట్టుబడతారు.

ఆ పంచాయితీ.. తేల్చరా!



నోటీసులే చు రికవరీల్లేవ్

- పంచాయతీల్లో అవినీతి ఊడలు
- రుజువైనా సస్పెన్షన్లతో సరి
- రికవరీలో వెనుకంజ
- నేటికి చర్యలు శూన్యం
- తూతూమంత్రంగా తనిఖీలు
- అధికారులపైనా అనుమానాలు

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఎందెందు వెతికినా నేటికీ అవినీతి ఛాయలు కనిపిస్తూనే ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా.. అధికారులు మారినా ఆ అవినీతి చిట్టాలు మాత్రం బయటకు రావడం లేదు. దానికి బాధ్యులైన వారిపై చర్యలు కానరావడంలేదు. జిల్లావ్యాప్తంగా పంచాయతీల్లో పెద్ద ఎత్తున అవినీతి కంపు పేరుకుపోయింది.పంచాయతీల్లో లక్షలు నొక్కేసిన వారికి తూతూ మంత్రగా షోకాజ్ నోటీసులు, కొంత మంది అధికారులపై సస్పెన్షన్ వేటు వేస్తున్నారే కానీ అవినీతికి సొమ్ము రికవరీ విషయంలో చర్యలు కానరావడం లేదు. ఉన్నతాధికారుల హస్తం ఉందో ఏమో కానీ కొసరు చర్యలతో సరిపెడుతున్నారు.

తనిఖీలు చేస్తారా?

గ్రామ పంచాయతీల్లో ప్రతి మూడు నెలలకోసారి ఈవోపీఆర్డీ(ప్రస్తుత కేడర్ డిప్యూటీ ఎంపీడీవో), ప్రతి ఆరు నెలలకోసారి డివిజనల్ పంచాయతీ అధికారి, ఏడాదికోసారి జిల్లా పంచాయతీ అధికారి పంచాయతీలకు సంబంధించిన నగదు పుస్తకం, గ్రామంలో అభివృద్ధి, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై తనిఖీలు నిర్వహించాలి. అయితే తూర్పుగోదావరి జిల్లాలో ఏం జరిగిందో తెలియదు కానీ.. కోట్లాది రూపాయలు అవకతవకలకు పాల్పడ్డారు. చాలా వరకూ అవినీతి బాగోతాలు బయటపడ్డాయి కూడా. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవినీతిపై విచారణ చేపట్టి నివేదికలు సమర్పించారు. అయినా నేటికీ చర్యల్లేవ్. ప్రత్యేకాధికారులుగా ఉన్నతాధికారులు ఉన్న పంచాయతీల్లోనూ అవకతవకలు వెలుగు చూశాయి. ముఖ్యంగా రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలం పరిధిలోని వెంకటనగరం, ధవళేశ్వరం, వేమగిరి గ్రామాలకు ఎంపీడీవోలు, డీపీవో, ఆర్‌డీవో, డీఎల్‌పీవో, ఈవోపీఆర్డీ, కమిషనర్లు ప్రత్యేకాధికారులుగా పనిచేశారు. వీరిపై ఎలాంటి చర్యలు లేకుండా ఒక్క గ్రామ కార్యదర్శుల పైనే వేటు వేశారు.

ఇదీ అవినీతి చిట్టా..

సీతానగరం మండలం రఘుదేవపురం పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన రాజశేఖర్‌తో పాటు మరో ముగ్గురు సుమారు కోటి 8 లక్షలు దుర్వినియోగం చేశారు. ఈ విషయం బయటపడడంతో రాజశేఖర్‌ను సస్పెండ్ చేశారు.రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలోనే చిన్న పంచాయతీలో సుమారు రూ.35 లక్షలు పక్కదారి పట్టడంతో కార్యదర్శి సిహెచ్ రాణీని సస్పెండ్ చేశారు. ధవళేశ్వరం పంచాయతీలో గత ప్రభుత్వంలో సుమారు రూ.48 లక్షలు అవినీతి జరిగినట్టు నివేదికలు చెబుతున్నాయి.ఆ సమయంలో ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శిగా ఉన్న రెడ్డి మరణించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆయన కుమార్తెకు పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగం ఇవ్వడంతో కొంత మంది పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో గత కలెక్టర్ ప్రశాంతి జిల్లా రిజిస్ట్రార్‌ను విచారణాధికారిగా నియమించి నివేదిక ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేసినా చర్యలు లేవు. మరో కార్యదర్శి చంద్రశేఖర్ కోనసీమ జిల్లాలో పంచాయతీ కార్యదర్శిగా ఉన్నారు.కడియపులంక పంచాయతీ పరిధిలో 2021-23 కాలంలో రూ.65.60 లక్షల ప్రజాధనం దుర్వినియోగమైంది.అప్పటి పంచాయతీ కార్యదర్శి డి.విజయరాజు రూ.55,84,960, మరో పంచాయతీ కార్యదర్శి కేవీవీఎస్ఎన్. రాజశేఖర్ రూ.4,87,897,మాజీ సర్పంచ్ (లేటు) రూ.4,87, 897 అవకతవకలు చేసినట్టు తేల్చారు.ఈ విషయమై విజయరాజుకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. రాజశేఖర్ సస్పెన్షన్‌లో ఉన్నారు.జిల్లాలోని ఒక పంచాయతీ పరిధిలో 2013-18లో సర్పంచ్‌గా సేవలందించిన వ్యక్తి పేరునే పీడీ అకౌంట్ ద్వారా నేటికీ సొమ్ములు డ్రా చేస్తున్నారు. ఇదే విషయమై గత సోమవారం కలెక్టరేట్‌లో నిధుల దుర్వినియోగంపై కొందరు ఫిర్యాదు చేశారు. ఇలా చెప్పుకుంటూపోతే అనపర్తి, రాజానగరం, గోకవరం, గోపాలపురం, దేవరపల్లి, కొవ్వూరు, పెరవలి, కోరుకొండ మండలాల పరిధిలో చాలానే ఉన్నాయి.



5కె రన్‌లో పరుగు పెడుతున్న మంత్రి దుర్గేష్ తదితరులు

వజ్రోత్సవ వేదికపై స్టెప్పులు వేస్తున్న మంత్రి

స్వర్ణ నిడదవోలు సాధిద్దాం!

5కె రన్‌లో మంత్రి దుర్గేష్

నిడదవోలు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్రప్రదేశ్-2047లో భాగంగా స్వర్ణ నిడదవోలు సాధించే దిశగా పనిచేద్దామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు పురపాలక సంఘంగా ఏర్పడి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం వజ్రోత్సవ వేడుకలు ప్రారంభించారు. దీనిలో భాగంగా తొలిరోజు ఆదివారం 5కే రన్ నిర్వహించారు. 5కె రన్‌లో మంత్రి ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరిగే వజ్రోత్సవ వేడుకలను మనమంతా కలిసికట్టుగా విజయవంతం చేయాలన్నారు. 5కే రన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పావురాలు ఎగురవేసి జెండా ఊపి వజ్రోత్సవ వేడుకలు 5కే రన్ నిర్వహించారు.వజ్రోత్సవ వేడుక వేదికపై యువతను ఉత్సాహ పరిచేందుకు మంత్రి దుర్గేష్ స్టెప్పులు వేసి అలరించారు.కార్యక్రమంలో ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ తోట కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వేసినారు!

ముమ్మరంగా నారుమళ్లు



- వర్జీనియా సాగుపై దృష్టి
- ఆలస్యమైన పొగాకు సాగు
- దిగుబడిపై రైతుల ఆందోళన

గోపాలపురం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మెట్ట ప్రాంతంలో వర్జీనియా పొగాకు నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో పసుపు బంగారంగా పిలువబడుతున్న వర్జీనియా పొగాకు అంతర్జాతీయ పంటగా పేరుగాంచింది. ప్రభుత్వానికి, రైతాంగానికి అధిక ఆదాయాన్నిచ్చే ప్రధాన వాణిజ్య పంట వర్జీనియా పొగాకు. మెట్ట ప్రాంతంలో గోపాలపురం, దేవరపల్లి, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెం తదితర మండలాల్లో వేలాది ఎకరాల్లో ఈ పంటను ఏళ్లతరబడి సాగుచేసుకుంటున్నారు. వాస్తవానికి అక్టోబర్ మొదటి వారం నుంచి పొగాకు నాట్లు ప్రారంభిస్తారు. ఈ ఏడాది తుఫాన్‌ల ప్రభావంతో పొగాకు నాట్లు వేసేందుకు భూమి అనుకూలించకపోవడంతో రైతులు వెనుకడుగువేశారు. నవంబరు రెండో వారం నుంచి వాతావరణం పొడిగా ఉండడంతో ఒక్కసారిగా రైతులు నాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. రేయింబవళ్లు తేడా లేకుండా దుక్కులు దున్ని నాట్లు సిద్ధం చేశారు.ప్రతీ ఊరులోనూ దాదాపు అందరూ పొగాకునాట్లు వేసే పనిలో తలమునకల వుతున్నారు. ఈ ప్రాంతంలో పొగాకు సాగు కాలం ఆరు నెలలే అయినప్పటికి అమ్మకాలు పూర్తయ్యేసరికి గతేడాది పండించిన పంటను నవంబర్ 10వ తేదీ వరకు రైతులు విక్రయిస్తూనే ఉండటం గమనార్హం.ఈ ఏడాది నాట్లు ఆలస్యంగా ప్రారంభం కావడంతో దిగుబడి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.





చూడయ్యా..సుందరేశ్వరా..!

కార్తీకమాసం సందర్భంగా శివాలయాలు కిటకిటలాడుతున్నాయి. ఎక్కడికక్కడ భక్తులు స్వామిని ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు.. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో శ్రీబాలాత్రిపుర సుందరీ సమేత సుందరేశ్వరస్వామికి కార్తీకమాసం ఆదివారం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు,లక్ష బిళ్వార్చన చేశారు. స్వామి ఇలా దర్శనమిచ్చారు. - కొవ్వూరు

కోడి పందేల శిబిరంపై పోలీసుల దాడి

కొవ్వూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాడపల్లిలో నిర్వహిస్తున్న కోడి పందేల శిబిరంపై ఆదివారం దాడి చేసినట్టు పట్టణ సీఐ పీ.విశ్వం తెలిపారు. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి కోడిపుంజు, రూ. 4,400 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఘనంగా లక్ష్మీగణపతి హోమం



హోమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

తాళ్లపూడి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు, పలు మాలధారుల కోసం ఏర్పాటు చేసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప పీఠంలో ఆదివారం లక్ష్మీ గణపతి హోమం, కలశపూజను ఘనంగా నిర్వహించారు. పీఠం నిర్వాహకుడు లకంసాని వరప్రసాద్ (బేకరి చిన్నా) ఆధ్వర్యంలో పండితులు చేబ్రోలు సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో జరిగింది. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష బిల్వార్చన పూజలు



మల్లవరం శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్తలు

చాగల్లు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా మల్లవరం శ్రీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో ఆలయ ధర్మకర్తలు, అవంతి ఫీడ్స్ జీఎం కోర్సు వెంకటరాజు, కైలాశ నాగ హైమావతి దంపతులు ఆదివారం లక్ష బిల్వార్చన పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, విశ్వేశ్వరస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, స్వామివారు అమ్మవార్లకు లక్షబిల్వార్చన, అన్నపూర్ణదేవి కుంకుమార్చన, అనంతరం ఆలయ ప్రాంగణంలో రుద్రహోమం, తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం కార్తీక దీపోత్సవం నిర్వహించి ఆలయంలోనూ రోడ్ల పైన దీపార్చన జరిగింది. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు. మల్లవరం, చంద్రవరం, గౌరిపల్లి, తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోశాలలో ఎంపీ పురందేశ్వరి పూజలు



గోష్పాదక్షేత్రంలో గోశాలలో పూజలు చేస్తున్న ఎంపీ పురందేశ్వరి

కొవ్వూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): గోష్పాదక్షేత్రంలోని సుందర గోవిందుని గోశాలలో రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆదివారం పూజలు చేశారు. విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వస్తూ ఆలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గసభ్యులు పరిమి రాధాకృష్ణ, కోడూరి లక్ష్మీనారాయణ, ముప్పరాజు శ్రీనివాసరావు, పాలకోడేటి సత్యనారాయణమూర్తి, పరిమి హరిచరణ్, ఎనుముల రంగబాబు, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్, తగరం సురేష్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మోర్తలో ఉచిత ఆయుర్వేద శిబిరం



శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

ఉండ్రాజవరం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మోర్తలో ఆదివారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. తణుకు పట్టణానికి చెందిన భాస్కర ఆయుర్వేద నిలయం వారి ఆధ్వర్యంలో జరిగింది. శిబిరంలో సుమారు 85 మంది రోగులను పరీక్షించారు. అందులో అవసరమైన వారికి ఆయుర్వేద నిలయం అధినేత అల్లంరాజు పాపారావు వైద్యసలహాను అందజేశారు. రోగులకు వైద్య సలహాలతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయుర్వేద నిలయం నుంచి శ్రీహర్ష, చిరంజీవి, పవన్, కిశోర్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పూడికతో డ్రైన్లు.. పట్టించుకోరూ



మురుగు పారని డ్రైనేజీని చూపిస్తున్న మహిళ

తాళ్లపూడి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : వేగేశ్వరపురంలోని ఎస్సీ ఏరియాలో మురుగు పోయేందుకు పెద్ద డ్రైన్ ఉన్నప్పటికీ దాని నిండా చెత్తా,చెదారాలు పేరుకుపోయి ఉన్నాయి. దీంతో మురుగు పారకపోవడం వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు విజృంభిస్తుండడంతో అనారోగ్యం బారిన పడుతున్నామని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పంచాయతీ సిబ్బంది మురుగు పోవడానికి చర్యలు తీసుకునేవారని, ఇటీవల కాలంలో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆ ప్రాంత మహిళలు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు చర్యలుతీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

వనసమారాధనలు ఐక్యతకు ప్రతీక

● కార్తీక వనసమారాధనలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



చాగల్లులో జరిగిన కార్తీక వనసమారాధనలో ఎమ్మెల్యే ముప్పిడి, టీడీపీ నేతలు, మహిళలు

చాగల్లు, నవరంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుచోట్ల ఆదివారం కార్తీక వన సమారాధనలు జరిగాయి. మండల కేంద్రమైన చాగల్లులో టీడీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధనలు జరిగాయి. చిన్నారులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వనసమారాధనలు ఐక్యతకు ప్రతీక అని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, మాజీ ఏఎంసీ చైర్మన్ చైర్మన్ ఆళ్ల హరిబాబు, మాజీ ఎంపీపీ కేతా సాహెబ్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ ఆళ్ళ ఇందిరా రాణి, మేడికొండ మృదుల, కేతా స్వర్ణలత, కోడూరి వాణి, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. చాగల్లు, నెలటూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోనూ కార్తీక వనసమారాధన నిర్వహించారు. నెలటూరు రామాలయంలో ఏకాహం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోజం తా భజన కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఆదివారం ఆలయప్రాంగణంలో భారీ అన్నసమారాధన జరిగింది. మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ చినరామారావు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఏపీను పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు..

సీఎం, లోకేష్ అహర్నిశలు కృషి

●ఎమ్మెల్యేలు ముప్పిడి , మద్దిపాటి



ఎమ్మెల్యేలు ముప్పిడి, మద్దిపాటి

కొవ్వూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఏపీను పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కొవ్వూరు టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విశాఖ సీఐఐ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటమే కాదు, ఏపీపై గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారన్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ గైడ్ చేశారన్నారు. రెండురోజుల్లో భారీ ఎత్తున ఒప్పందా లు కుదుర్చుకుని వర్షం కురిపించారన్నారు. 613 ఒప్పందాల ద్వారా 13, 25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు స్పష్టమైన ప్రణాళికతో ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అంచనాలకు మించి తొలి రోజే రూ. 8.26 లక్షల కోట్లు భారీ పెట్టుబడులు వాటి ద్వారా 12.05 లక్షల ఉద్యోగాలు నమోదవడం, ఏపీ అభివృద్ధి గట్టి బలమన్నారు.

దేవరపల్లి: నవ్యాంధ్రను పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు. ఆదివారం త్యాజంపూడిలో ఆయన మాట్లాడుతూ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక సీఐఐ సమ్మిట్‌ను విశాఖలో నిర్వహించారన్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడుప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలాగా మంత్రి లోకేశ్ కంపెనీలను గైడ్ చేస్తున్నారని తెలిపారు.

పోతవరంలో సేవా కార్యక్రమాలు



సేవా కార్యక్రమాల్లో వైయస్ఆర్ ఉద్యాన వన వర్సిటీ విద్యార్థులు

నల్లజర్ల, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పోత వరం శివాలయంలో వెంకట్రామన్న గూడెం వైఎ స్ఆర్ ఉద్యాన వన యూనివర్సిటీ విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శివాలయం పరిసరాలను శుభ్రం చేశారు. గత రెండురోజుల నుంచి మండలంలోని పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు పరిసరాల పరి శుభ్రత, పెరటి కూరగాయల పెంపకం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

సుందరేశ్వర స్వామి ఆలయంలో సహస్ర ఘటాభిషేకం



అలంకరణలో బాలాత్రిపుర సుందరి సమేత సుందరేశ్వరస్వామి

కొవ్వూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో వేంచేసియున్న శ్రీబాలాత్రిపుర సుందరి సమేత సుందరేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం ఆదివారాన్ని పురస్కరించుకుని సహస్ర ఘటాభిషేకం చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను పట్టణ పుర వీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా సుందరేశ్వరస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, లక్ష బిల్వార్చన, బాలాత్రిపురసుందరి అమ్మవారికి లక్ష కుంకుమ పూజలు చేశారు. ఆలయ అర్చకులు మానేపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సుందర గణేష్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, మహిళలు, రుత్వికులు, తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పల్లంట్లలో భారీ అన్న సమారాధన



శివాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి దంపతులకు అమ్మవారి ఫొటో అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

దేవరపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పల్లంట్ల రాజరాజేశ్వరి సమేత దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా ఆలయం వద్ద ఆదివారం భారీ కార్తీక వనసమారాధన మహోత్సవాన్ని నిర్వహించారు. అలాగే ఆలయ అర్చకులు సాయికుమార్ శర్మ, ఎం.శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆల్ ఇండియా విష్ణుసహస్రనామ కల్చరల్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు పీటలమీద కూర్చుని ఉసిరిచెట్టు వద్ద కార్తీక దామోదర, గోపూజలు చేశారు. కొవ్వూరు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు దంపతులు దుర్గా మల్లేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కొయ్యలమూడి చినబాబు, మాజీ జడ్పీటీసీ కొయ్యలమూడి సుధారాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఆలయ కమిటీ సభ్యులు కూచిపూడి సతీశ్, ఈడ్పుగంటి శివరామ్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అక్షర జ్ఞానంతో నవ సమాజం

రంగంపేట, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : అక్షర జ్ఞానంతో నవ సమాజ నిర్మాణానికి నాంది పలకవచ్చని బీజేపీ సీనియర్ నేత ఉండవిల్లి మాణిక్యం అన్నారు. స్థానిక శాఖాగ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎన్. రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా ఆదివారం పేపర్ క్రాఫ్ట్ పోటీలు (పనికిరాని వస్తువులతో ఉపయోగపడే వస్తువులు తయారీ) నిర్వహించారు. మరో అతిథి ఆర్యవైశ్య అధ్యక్షుడు వజ్రపు వెంకటరమణ మాట్లాడుతూ విజ్ఞానం పెంపొందించుకొనేందుకు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతపల్లిలో కాపు వన సమారాధన



రంగా, శ్రీకృష్ణదేవరాయుల విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కాపు సంఘం నేతలు

నల్లజర్ల, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): వనసమారాధనలు ఆనందంగా జరుపుకోవాలని అనంతపల్లి రంగా మిత్ర మండలి, కాపు సంఘం అధ్యక్షుడు సూర్నీడి కిషోర్ అన్నారు. ఆదివారం అనంతపల్లి కాపు సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధనను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఐక్యతా భావం పెంపొందుతోందన్నారు. చిన్నా,పెద్ద తారతమ్యం లేకుండా అంతా కలసి ఆట,పాటలతో సరదాగా గడిపారు. ముందుగా ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు డ్యాన్సు పోటీలు,క్విజ్, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. కాపుసంఘం ఉపాధ్యక్షుడు చిలుకూరి శ్రీరామ్, కోశాధికారి చిట్లా వెంకటేశ్వరరావు, కార్యదర్శి రంగు పవన్, ఉప కార్యదర్శి నడికుర్తి నాగేశ్వరరావు, సభ్యులు దూళ్ల వెంకన్న, కోటపోతుల సత్యనారాయణ, కిలారి భాస్కర్, ఆలపాటి అఖిల్, గోకరకొండ శ్రీను, బాశింశెట్టి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కైవల్య భవిష్యత్ విద్యకు రూ. 50 వేలు అందజేత



కైవల్యరెడ్డిని అభినందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నిడదవోలు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిన విద్యార్థులను ప్రోత్సహించడంలో లయన్స్ క్లబ్ ముం దంజలో ఉంటుందని క్లబ్ అధ్యక్షుడు కరుటూరి చౌదరి అన్నారు. ఆదివారం నిడదవోలు పట్టణంలో లయన్స్ ఆధ్వర్యంలో అంతరిక్ష యాత్రకు ఆస్ట్రోనాట్ అభ్యర్థిగా ఎంపికైన కుంచాల కైవల్యరెడ్డిని అభినందిస్తూ, ఆమె భవిష్యత్ చదువు నిమిత్తం రూ. 50 వేల స్కాలర్‌షిప్‌ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా కైవల్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి గారపాటి మోహన్, మట్టపర్తి చంద్రరావు, కొత్తపల్లి రవికుమార్, పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకర్తలను స్మరించుకోవాలి : గుదే సుశీల



సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ కమిటీ చైర్మన్ సుశీల

నల్లజర్ల, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నేటి సమాజం ఉద్యమకర్తలను స్మరించుకోవాలని నల్లజర్ల శాఖా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుదే సుశీల అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజైన ఆదివారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థుల చేత ఉద్యమకర్తలైన డాక్టర్ ఎస్ఆర్ రఘునాథన్, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు రమణ, శ్రీరామ్మూర్తి, గుదే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాలు కీలకపాత్ర

● గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ లైబ్రేరియన్ షేక్ మీరా



గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు

కొవ్వూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషించాయని గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ లైబ్రేరియన్ షేక్ మీరా అన్నారు. ఆదివారం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం గ్రంథాలయ అభివృద్ధికి కారకులైన అయ్యంకి వెంకటరమణయ్య, గ్రంథాలయ శాస్త్రంలో విశేష కృషిచేసిన డా.ఎస్.ఆర్.రంగనాథన్, గ్రంథాలయ ఉద్యమకారులు పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పాఠశాల విద్యార్థులకు దేశభక్తి, జానపద గేయాలు, డ్రాయింగ్ పోటీలు జూనియర్స్ , సీనియర్స్ విభాగాల్లో నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా ఎస్.రాజు, ఎం. రమాదేవి, పి.భాగ్యరేఖ వ్యవహరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.సుగుణ కుమారి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి కుష్ఠువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

● ఉండ్రాజవరం పీహెచ్‌సీ డాక్టర్ బీ. ఉమామహేశ్వరరావు

ఉండ్రాజవరం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఈనెల 17 తేదీ నుంచి కుష్ఠువ్యాధిగ్రస్థుల గుర్తింపు సర్వే నిర్వహిస్తామని ఉండ్రాజవరం పీహెచ్‌సీ డాక్టర్ బీ. ఉమామహేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఈ వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తిస్తారని చెప్పారు. సర్వే సమయంలో వ్యక్తికి స్పర్శలేని మచ్చలు, స్పర్శకు తక్కువగా ఉన్న మచ్చలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుని వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

'ఉన్నతమైన చదువులతో వృద్ధి సాధ్యం'



గోపాలపురంలో అభినయశ్రీని అభినందిస్తున్న పెద్దలు

గోపాలపురం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యనభ్యసించటం ద్వారా విద్యార్థులు వృద్ధి చెందుతారని విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ ముసలయ్య అన్నారు. గోపాలపురానికి చెందిన పాముల రమణమ్మ, తిరుపతిరావు ద్వితీయ కుమార్తె పాముల అభిన యశ్రీ ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు సాధించి రాజమహేంద్రవరం జీఎస్ఎల్ వైద్యకళాశాలలో ప్రభుత్వ ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా అభినయశ్రీకి అభినందన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. నీట్‌లో 438 మార్కులు సాధించి కన్వీనర్ కోటాలో సీటు పొందింది. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

కడియపులంకలో గ్రామోత్సవం

కడియం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పూల పరిమళాలకు పేరుగాంచిన కడియపులంకలో ఎన్నో ఏళ్ల క్రితం వెలసిన మహాలక్ష్మి అమ్మవారు మూడేళ్ల క్రితం కళ్లు తెరచి భక్తులకు దర్శనమివ్వడంతో పాటు ప్రతి నిత్యం పూజలు అందుకుంటున్నారు. కాగా, ఆలయ మూడో వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి పసుపు కుంకుమ, పంచామృతాభిషేకాలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా కలశలు నెత్తినపెట్టుకుని గ్రామోత్సవాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ఆలయం వద్ద భారీ అన్నసమారాధనను ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

కార్తీకం.. రూ.కోటి ఆదాయం!

● సత్యదేవుడి సన్నిధికి ఆదివారం లక్ష మంది భక్తుల రాక
● 10523 వ్రతాలు
● వివిధ విభాగాల వల్ల ఆలయానికి సమకూరిన రూ.కోటి ఆదాయం



సత్యదేవుడి ఆలయంలో వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు



స్వామివారి దర్శనానికి క్యూలో వేచి ఉన్న భక్తులు

అన్నవరం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం చివరిదశకు చేరుతుండడంతో అన్నవరం సత్యదేవుడి సన్నిధి ఆదివారం అశేష భక్తజనంతో పోటెత్తింది. సత్యదేవుడి వ్రతాల సంఖ్య 10వేలు దాటింది. సుమారు లక్షమంది భక్తులు స్వామిని దర్శించుకోగా వివిధ విభాగాల ద్వారా రూ.కోటి ఆదాయం లభించింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని 2గంటల నుంచి వ్రతాలు, సర్వదర్శనాలు ప్రారంభించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చైర్మన్ రోహిత్ లిఫ్ట్ ప్రాంగణం, ఈవో సుబ్బారావు వ్రత మండపాలు, క్యూలైన్‌లను పర్యవేక్షించారు. రద్దీ అధికంగా ఉండడంతో ఆలయం లోపల ఖాళీ ఆధారంగా హోల్డింగ్ పాయింట్ల నుంచి రథపాత్‌కు వదిలారు. తూర్పురాజగోపురం ఎదురుగా రావిచెట్టు దిగువున ఉన్న గేట్లను మూసివేశారు. స్వామివారి ప్రత్యేక దర్శనానికి 3 గంటలు, వ్రతంకోసం వచ్చిన భక్తులు వ్ర తం, దర్శనం పూర్తవడానికి సుమారు 5గంటలు వేచిఉన్నారు. సత్యదేవ నిత్యాన్నదాన ట్రస్ట్ ద్వారా 40వేల మంది భక్తులకు ఉచిత పులిహోర ప్రసాదం వితరణ గావించారు.

ఘనంగా రథోత్సవం



రథంపై విహరిస్తున్న స్వామి,అమ్మవార్లు

సత్యదేవుడికి వారాంతపు ఆర్జితసేవయిన రథోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. భక్తుల రద్దీ నేపథ్యంలో ఉదయం జరగాల్సిన రథోత్సవం సాయంత్రం నిర్వహించారు. ప్రధానాలయం నుంచి స్వామి,అమ్మవార్లను తూర్పురాజగోపురం వద్దకు తోడ్కొనివచ్చి ప్రత్యేక పూజలు చేసి అనంతరం పండితుల మంత్రోచ్చరణల నడుమ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.

రూ.లక్ష విరాళం

అన్నవరం దేవస్థానంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి చింతలపూడికి చెందిన చిట్టూరి జయబాబు రూ.1,01,116 విరాళం ఆలయ ఈవో సుబ్బారావుకు అందజేశారు. దాతను ఆయన అభినందించి వారికి స్వామివారి ప్రసాదం, ప్రత్యేకదర్శన సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో పీఆర్వో అనకాపల్లి ప్రసాద్ తదితరులున్నారు.



ఈవోకు విరాళం అందజేస్తున్న దాత